


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 13-11-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 60 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కృష్ణానదిలో పర్యాటకుల బోటు బోల్తా

**- 15 మందిని కపాడిన రక్షణసిబ్బంది, మత్స్యకారులు - మిగతా వారికోసం గాలింపు**



అమరావతి: కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీఘాట్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. సింపుల్ వాటర్ స్పోర్ట్స్ సంస్థకు చెందిన పర్యాటకుల బోటు కృష్ణానదిలో తిరగ బడింది. ప్రమాదం జరిగిన సమయంలో బోటులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో 15 మంది పర్యాటకులను రక్షణ సిబ్బంది, స్థానిక మత్స్యకారులు కాపాడారు. మిగిలిన వారికోసం కోసం గాలింపు కొనసాగుతోంది. ఇప్పటి వరకు మూడు మృతదేహాలను వెలికితీశారు.

సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న వారిలో 10 మంది ఒంగోలు వాసులు ఉన్నారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని

తరువాయి 2లో

మూడు రోజుల పర్యటనకు గాను

# ఫిలిప్పీన్స్‌కు ప్రధాని

**- రెండు శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనడం**

**- 13న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డుటెర్టోతో ద్వైపాక్షిక చర్చలు**

**- 14న మనీలాలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం సదస్సు**



న్యూఢిల్లీ : మూడు రోజుల పర్యటనకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిలిప్పీన్స్ బయలుదేరి వెళ్లారు. అక్కడ జరగనున్న ఇండియా-ఆసియాన్ సదస్సు, అలాగే తూర్పు ఆసియా దేశాల సదస్సులోనూ మోదీ పాల్గొంటారు. అంతేకాకుండా ఫిలిప్పీన్స్‌తో జరగనున్న పలు ద్వైపాక్షిక కార్యాక్రమాల్లో పాల్గొని చర్చిస్తారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా వెల్లడించారు. తాను మూడో రోజుల పర్యటనకు నవంబర్ 12న ఫిలిప్పీన్స్ వెళ్తున్నాని, అక్కడ ఆసియాన్-ఇండియా, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొంటానని పేర్కొన్నారు. ఆసియాన్, ఇండియా-పసిపిక్ ప్రాంతంలో బలమైన సంబంధాల కోసం

తరువాయి 2లో

# చిత్రకూట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

**- హిమాచల్, గుజరాత్ ఎన్నికలకు ముందు బీజేపీకి ఎదురుదెబ్బ**

**- ప్రభుత్వ వైఫల్యాలతోనే కాంగ్రెస్ పార్టీకి విజయం**



భోపాల్: హిమాచల్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి నీలాంషు చతుర్వేది బీజేపీ అభ్యర్థి శంకర్ దయాళ్ త్రిపాఠిపై 14,100 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. సిట్టింగ్ కాంగ్రెస్ ఎంఎల్ఏ ప్రేమ్ సింగ్ మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 9న ఓటింగ్ నిర్వహించగా, ఆదివారం ఉదయం 8 గంటలకు పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు మొదలైంది. తొలి రౌండ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చతుర్వేది బీజేపీ అభ్యర్థిపై భారీ మెజారిటీ సాధిస్తూ వచ్చారు. పార్టీ అభ్యర్థి ఘనవిజయంతో కాంగ్రెస్ శ్రేణులు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వద్ద సంబరాల్లో మునిగితేలాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యాలతోనే కాంగ్రెస్ పార్టీకి విజయం దక్కిందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. రైతులు, దళితులు సహా వివిధ వర్గాల ప్రజలు పాలక బీజేపీపై విసుగెత్తిపోయారని వ్యాఖ్యానించారు.

ఉత్తర ప్రదేశ్ సరిహద్దుల్లో ఉండే చిత్రకూట్ నుంచి ప్రేమ్ సింగ్ 1998, 2003, 2013 ఎన్నికల్లో

తరువాయి 2లో

## గౌరీ లంకేశ్‌ను ఎవరు చంపారో తెలుసు..!

కర్ణాటక హోంమంత్రి



వార్త 2లో...

# ఆరో రోజుకు చేరిన ప్రజాసంకల్పయాత్ర

**చంద్రబాబుది లంచాల ప్రభుత్వం - జగన్**

**- చేనేత కార్మికులకు భరోసా - సీపీఎస్ విధానం రదుకు డిమాండ్**

**- పేదలకు ఉపయోగపడే పనులు ఒక్కటీ చేయలేదు**

**- ప్రత్యేక హోదా పోరాటానికి అంతా ముందుకు రావాలి**

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ఆరో రోజు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. పాదయాత్ర అమృతనగర్‌కు చేరుకోగా.. అక్కడి చేనేత కార్మికులతో వైఎస్ జగన్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ చేశారు. రుణాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని.. పిల్లలను

తరువాయి 2లో



అగ్రి హ్యాకథాన్ ఏర్పాట్లను

# సమీక్షించిన మంత్రి గంటా

**- ఎ.పి.ఐ.ఐ.సి. గ్రౌండ్సులో చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన**



విశాఖపట్నం : దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ హ్యాకథాన్‌ను విశాఖ నగరంలో ఈ నెల 15, 16,17 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న సందర్భంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మానవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎపిఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.శ్రీరాములు నాయుడుతో మంత్రి సమావేశమై అగ్రి హ్యాకథాన్ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా అత్యంత ప్రతాష్టాత్మకంగా విశాఖ నగరంలో నిర్వహిస్తున్న ఈ అగ్రిహ్యాకథాన్‌ను విజయం చేయాలన్నారు. ఈ మూడు రోజులపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నగరంలోనే బసచేస్తారని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. దేశ, విదేశాలనుండి వస్తున్న సుమారు 300 మంది ప్రతినిధుల చక్కని రవాణ, వసతి, భోజన సదుపా యాలను ఏర్పా టుచేయాలన్నారు. అతిద్యంలో ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూసుకొవాలన్నారు. విమానా శయంలోనే వారి సాదర స్వాగతం పలుకుతూ హెూటల్ రూమ్‌లకు సురక్షితంగా చేర్చాలన్నారు. అదేవిధంగా హాజరయ్యే రైతులకు, సైంటిస్టులకు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.

ప్రారంభోత్స కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ముఖ్యఅతిధులుగా హాజరవుతున్నారన్నారు. 16వ తేదీన కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి రాధామోహన్ సింగ్, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రి హర్‌సిమ్రాత్ కౌర్

తరువాయి 2లో

## పోలీసులు ప్రజలతో మమేకం కావాలి: డీజీపీ



హైదరాబాద్ : శాంతి భద్రతల పరిరక్షణకు స్థానికులతో పోలీసులు మమేకం కావాలని తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ డీజీపీగా

తరువాయి 2లో




## టేకిట్ ఈజీ



మీతో తర్వాత ...
ముందు మీ కుక్కని
ఇంటర్వ్యూ చేస్తాం సార్ !

# భవిష్యత్తులో స్వాంత ఇల్లు లేని నిరుపేదలు ఉండరు

**మంత్రి నారాయణ ప్రజలకు హామి**



పెందుర్తి : ఏ ఒక్క ప్రజలు స్వాంత ఇల్లు లేదనే భాద ... భావన కలుగ కూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి, చినముషిడివాడ ప్రాంతాలలో నిర్మించ తలపెట్టిన హౌసింగ్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించడానికి మంత్రి ఆదివారం ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వాంత ఇల్లు లేని నిరుపేదలు ఏవ్వరు భవిష్యత్తులో ఉండరన్నారు. హైటెక్ హంగులతో ... ప్రతి చోట ప్రక్కా ఇల్లు నిర్మాణాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. దీనికి అనుగుణంగా ప్రతి చోట స్థల సమీకరణ చేసి ... అతి త్వరంలో పేదలందరికి ఇల్లు నిర్మాణాం చేపడతామన్నారు. ఇల్లు లేని వారంతా తక్షణమే ధరఖాస్తు చేసుకోవలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యాక్రమంలో

తరువాయి 2లో

# యాత్రలో పదునెక్కిన మాటలు



బెంగళూరు : నవ కర్ణాటక పరివర్తన యాత్ర ఎనిమిదో రోజుకు చేరుకుంది. దక్షిణ కన్నడ జిల్లా బంట్వాళ, ముల్కి, మూడబిద్రి, మంగళూరు విభాగాల్లో యాత్ర కొనసాగింది. ధర్మస్థలలోని మంజునాథుడిని దర్శించుకున్న మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప- శనివారం వేకువ జామున యాత్రను ప్రారంభించారు. సామాన్యులకు మేలు చేకూర్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వేర్వేరు పథకాలను అమలులోకి తీసుకు వస్తుండగా- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ వారి బొక్కసాలను నింపేందుకు కొత్త పథకాలను సృష్టిస్తున్నారని విమర్శించారు. పరివర్తన యాత్రకు వస్తున్న ఆదరణను సహించలేక సిద్ధరామయ్య భాజపా నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావటంతో పాటు కనీసం 150 సీట్లను గెల్చుకునే దిశగా కార్యకర్తలు శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు

కార్యక్రమంలో భాగంగా నాయకుల ప్రసంగాలు ఉద్రేక పూరితమయ్యాయి. సిద్ధరామయ్య శరీరంలో టిప్పు రక్తం ప్రవహిస్తోంది. నా ఒంట్లో కనకదాసుని రక్తం ప్రవహిస్తోంది అని పరిషత్‌లో ప్రతిపక్ష నాయకుడు ఈశ్వరప్ప వ్యాఖ్యానించారు. సిద్ధరామయ్యను విమర్శించే హడావిడిలో కేంద్ర మంత్రి సదానందగౌడ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శలు గుప్పించారు. వేదికపై నాయకులు జరిగిన తప్పును ఆయన దృష్టికి తీసుకు రాగా- నాలుక కరచుకుని తప్పును దిద్దుకున్నారు.

నాటి యాత్రలో మాజీ మంత్రి, లోక్‌సభ సభ్యుడు శ్రీరాములు కూడా ప్రసంగించే హడావిడిలో సొంత పార్టీ నాయకులనే విమర్శించారు.

ఆ తరువాత తాను చేసిన పొరపాటును ఆయనే గుర్తించి సరిదిద్దుకున్నారు. నాటి యాత్రలో శోభా కరంద్లాజె, శ్రీరాములు, ఈశ్వరప్ప, నళిన్ కుమార్ కటిల్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం కాపు, కార్కళ, ఉడుపి నియోజకవర్గాల్లో పరివర్తన యాత్ర కొనసాగనుంది.

## బిజు కార్మిక సమాఖ్య లోగో ఆవిష్కరణ

భువనేశ్వర్ : నవీన్ నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజు కార్మిక సమాఖ్య లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర సింగ్, రాష్ట్ర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ అధ్యక్షుడు సుభాష్‌సింగ్, మంత్రి అనంత దాస్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర సింగ్ మీడియాతో మాట్లాడుతూ ఆదివారం భువనేశ్వర్‌లో బిజు కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం జరగనుందన్నారు.

## అభివృద్ధిలో వారి పాత్ర కీలకం

మాన్వి : అభివృద్ధిలో క్రైస్తవ శిక్షణ సంస్థలు, చర్చిలు కీలక పాత్ర పోషిస్తున్నాయని విధాన పరిషత్ సభ్యుడు ఎన్.ఎస్.బోసురాజు ప్రశంసించారు. తాలూకాలోని ఖరాబదిన్ని గ్రామంలో కొత్తగా నిర్మించిన సెయింట్ జోసెఫ్ చర్చిని శనివారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ప్రజలతో మమేకమై చర్చిల గురువులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. లయోలా శిక్షణ సంస్థ జిల్లాకే తలమానికంగా నిలవటం ఇందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మాట్లాడుతూ క్రైస్తవ సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లోనూ శిక్షణ సంస్థలు నెలకొల్పితే అన్ని విధాలా సహకరిస్తామన్నారు. ఫాదర్ ఎరిక్ మాట్లాడుతూ బోసురాజు సహకారాన్ని కొనియాడారు. ఏపీఎంసీ అధ్యక్షుడు భీరప్ప, ముడా అధ్యక్షుడు సయ్యద్ ఇలియాస్ ఖాద్రి, క్రైస్తవ గురువులు అంథోనీరాజ్, క్రీస్, జార్జ్, డొమొనిక్, విలియమ్స్, రోజ్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 25న ఉపాధి ఉత్సవం

బెంగళూరు : నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అనుసరించవలసిన మార్గాల గురించి బోధించేందుకు బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్‌లోని కోటాలో ఉపాధి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఉత్సవ్ యాజమాన్య ప్రతినిధులు గోపాలకృష్ణ భట్, అవినాశ్ కామత్‌లు వెల్లడించారు. నగరంలోని నిమ్హాన్స్ ఆడిటోరియంలో ఈ నెల 25న ఉత్సవ్ ప్రారంభమై.. రెండు రోజులపాటు కొనసాగుతుందని వివరించారు. శనివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో వారు విలేకరులతో మాట్లాడారు. బెంగళూరు తరువాత హైదరాబాద్, కోటాల్లో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. మూడు చోట్ల నిర్వహించే ఉత్సవాల్లో కనీసం రెండు లక్షల మంది విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొంటారని అంచనా వేశామన్నారు. చర్చాగోష్ఠులు, శిబిరాలు, సైకోమెట్రిక్ అసెస్‌మెంట్, కౌన్సెలింగ్ తదితర కార్యక్రమాలు కొనసాగిస్తామని వివరించారు.

## చిరు ధాన్యాలతో చక్కని ఆరోగ్యం

బెంగళూరు : మధుమేహ సమస్యను ఎదుర్కొంటున్న వారికి చిరు ధాన్యాలు ఉత్తమ ఆహారమని వ్యవసాయ మంత్రి కృష్ణ భైరేగౌడ పేర్కొన్నారు. ఎనిమిదో దశకంలో దేశ జనాభాలో 4.7 శాతం ఉన్న మధుమేహ వ్యాధి పీడితులు ప్రస్తుతం పది శాతానికి చేరుకున్నారని తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించే సమయంలో చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవటం ద్వారా మధుమేహాన్ని నియంత్రించుకోవాలని ప్రచారాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

# తెలుగు మాధ్యమం అడ్డంకి కాదు

\- రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్



పత్తికొండ : భవిష్యత్తులో ఉన్నత కొలువులు సాధించడానికి తెలుగు మాధ్యమం చదివే విద్యార్థులకు ఏమాత్రం అడ్డంకి కాదని రాయలసీమ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి ఆయన పత్తికొండ వచ్చారు. పత్తికొండకు చేరుకున్న ఆయన నేరుగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చేరుకుని అక్కడ నెలకొన్న సమస్యలపై ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల సంఖ్య అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం, పాఠశాల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొనటం, ముళ్ల కంపలు పెరిగిపోయి ఉన్న విషయాన్ని ఆయన గమనించి తక్షణమే అక్కడి ముళ్ల కంపలను తొలగించాలని స్థానిక ఎస్సైకి సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల ఆట స్థలాన్ని పరిశీలించారు. మైదానంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్ధ్య చర్యలు చేపట్టాలని ఆయన పోలీసు సిబ్బందిని ఆదేశించారు. గురుకుల, కస్తూరిబా పాఠశాల లను సందర్శించి అక్కడి సమస్యలను విద్యార్థి నులను, ఉపాధ్యాయినులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లో తాగునీటి సమస్య, పాఠశాల మైదానం, మరుగుదొడ్లు, కంప్యూటర్లు, ఇతర ఆట వస్తువులు తదితర సౌకర్యాలు సరిగా లేవని విద్యార్థినులు ఐజీ ద ృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల సందర్శనకు వచ్చిన ఐజీ, ఇతర పోలీసు అధికారులకు విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అనేక ప్రభుత్వ కొలువులు సాధించిన చాలామంది ప్రభుత్వ పాఠశాలల్లో, తెలుగు మాధ్యమంలో చదివిన వారేనన్నారు. అంకిత భావంతో, లక్ష్యంతో చదివితే ఎలాంటి కొలువులైనా దాసోహం అనాల్సిందేనన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో నేడు అనేక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగా లన్నారు. రూ.లక్షలకు లక్షలు పోసి కాన్వెంట్లలో చదివించేకన్నా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చదివించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రు లకు సూచించారు. ఈ సందర్భేగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకు ముందు వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేదికపై ధైర్యంగా సమస్యలను వివరించిన విద్యార్థు లను ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధిలో ప్రజల, దాతల సహాయ సహకారాలు ఉండాలన్నారు. గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఐజీని కలిసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు పత్తికొండలో బీసీ బాలికల వసతి గ ృహం ఏర్పాటు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డోన్ డీఎస్పీ బాబా ఫక ృద్దీన్, మండల విద్యాధికారి కబీర్, పత్తికొండ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మధుసూదన్‌రావు, గంగయ్య యాదవ్, కేశవ, అబ్దుల్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.


# విద్య, వైద్యం అందితేనే అభివృద్ధి

## లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

పెద్దదోర్నాల : ప్రజలకు మంచి వైద్యం, చిన్నారులకు నాణ్యమైన విద్య అందితేనే దేశాభివ ృద్ధి సాధ్యమవుతుందని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎన్.జయప్రకాష్ నారాయణ అన్నారు. సురాజ్య యాత్రలో భాగంగా ఆయన పెద్దదోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను సందర్శించారు. ప్రభుత్వ వ్కెద్యశాలలో ఆయన రోగులతో మాట్లాడారు. స్థానిక వ్కెద్యశాలలు, వాటి పనితీరు, వసతుల తదితర విషయాలపై ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసరావు, వైద్యులతో చర్చించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైద్యులు గ్రామాల్లో పనిచేయడం లేదని ప్రభుత్వం చేస్తున్న ప్రచారం తప్పన్నారు. వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రతి వ్యక్తికి రూ.30వేలు ఖర్చు చేస్తుందని అయితే దానిలో రూ.300 మాత్రమే వ్కెద్యానికి ఖర్చు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్కెద్యులు సురేష్, చెంచయ్య, జగదీష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. వ్కెద్యశాలలో సౌకర్యాల కల్పనకు క ృషి చేయాలని సీపీఐ, సీపీఎం నాయకులు పూర?కంటి తిరుమలయ్య, కందుల కాశిరెడ్డిలు ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. గ్రామీణ వ్కెద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, నాయకుడు వెంకటేశ్వర్లు తమ సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందించారు.

**సంపద సృష్టికి విద్య అవసరం**

సంపద సృష్టిలో పాలుపంచుకోవాలంటే విద్య అవసరమని జయప్రకాశ్ నారాయణ విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రశ్నించే గుణం



అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భేగా విద్యార్థులు అడిగిన రిజర్వేషన్లు, అవినీతి, ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో లోక్ సత్తా ఉద్యమ సంస్థ కన్వీనర్ బండారు రామ్మోహనరావు, జిల్లా కన్వీనర్ శివరమేష్‌రెడ్డి, ప్రజా సైన్సు వేదిక అధ్యక్షుడు సీఏ ప్రసాద్, ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ కలాం, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ సొరంగాల పరిశీలన...

పెద్దదోర్నాల : పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన సొరంగాలను జయప్రకాష్ నారాయణ సందర్శించారు. సొరంగాలను తవ్వే యంత్రాల గురించి ఎన్ఎస్‌సీ డీజీఎం రామ్మోహనరావు ఆయనకు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

### చిత్రకూట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

గెలుపొందారు. 2008లో బీజేపీ అభ్యర్థి సురేంద్ర సింగ్ గహర్వార్ చేతిలో ఓడిపోయారు. ప్రేమ్ సింగ్ మరణంతో.. ఆ స్థానాన్ని తన ఖాతాలో వేసుకోవాలని అధికార బీజేపీ భావించింది. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికలో 12 మంది అభ్యర్థులు పోటీ పడగా, 65 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### కృష్ణానదిలో పర్యాటకుల బోటు బోల్తా

సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చీకటి కావడం, చలి ఎక్కువగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఫెర్రీఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజి వరకు పర్యాటకులతో విహార యాత్ర నిర్వహించేందుకు కొన్ని ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో నిత్యం పర్యాటకులు కృష్ణానదిలో విహార యాత్రకు వస్తున్నారు. పర్యాటక సంస్థ సిబ్బంది బోటులో పరిమితికి మించి పర్యాటకులను ఎక్కించుకోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. లైఫ్‌జాకెట్లు ఉన్నవారు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకోగా, మిగిలినవారు గల్లంతయ్యారు. ఫెర్రీఘాట్ వద్ద బోటు మలుపుతిరుగుతున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు బాధితులు చెబుతున్నారు. బోటు సిబ్బంది ప్రయాణికులందరికీ లైఫ్ జాకెట్లు ఇవ్వలేదని, గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచలేదని వారు ఆరోపిస్తున్నారు.

**చంద్రబాబు ఆరా**

కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీఘాట్ వద్ద జరిగిన పడవ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కలెక్టర్, డీజీపీ, మంత్రులను ఆదేశించారు.

### భవిష్యత్తులో స్వాంత ఇల్లు లేని నిరుపేదలు ఉండరు

శాసనసభ్యులు బండారు సత్యనారాయణ, వెలగపూడి రామకృష్ణ, విష్ణు కుమార్ రాజు, జాయింటు కలెక్టరు సృజాన, జి.వి.ఎం.సి కమీషనర్ హరినారాయణ, ఉడా విసి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### ఆరో రోజుకు చేరిన ప్రజాసంకల్పయాత్ర

చదవించుకోలేనపోతున్నామని చేనేత కార్మికులు జగన్ దగ్గర వాపోయారు. వారిని అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చి ఆయన.. సత్వర పరిష్కార సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తేవాలంటూ స్థానిక నేతలకు వైఎస్ జగన్ సూచించారు. ఆపై మగ్గం యంత్రాన్ని ఆయన స్వయంగా కాసేపు నేశారు. అంతకు ముందు తనను కలిసిన సీపీఎస్‌ఈఏ సంఘం సభ్యులకు సీపీఎస్ విధానం రద్దు చేయాలన్న డిమాండ్‌కు వైఎస్ జగన్ స్పష్టమైన మద్దతు ప్రకటించారు. మరోవైపు పలువురు ఆటో డ్రైవర్లు కూడా ఆయన్ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

పేదలకు ఉపయోగపడే పనులు ఒక్కటీ చేయకుండా.. కేవలం లంచాలు వచ్చే పనులను మాత్రమే చంద్రబాబు సర్కార్ చేస్తోందని వైఎస్ జగన్ తెలిపారు. ఎక్కడికెళ్లినా తమకు పెన్షన్లు రాలేదని చెబుతున్నారని.. వైఎస్సాఆర్‌సీపీ అధికారంలోకి వస్తే అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన ప్రకటించారు. పేదరికం పోవాలంటే అందరూ చదువుకోవాలి. స్కూల్‌కి వెళ్లే పిల్లకు నగదు సాయం అందిస్తాం. ఉన్నత చదువులు చదువుకునే వారికి ఫీజు మొత్తం రీఎంబర్స్‌మెంట్ రూపంలో చెల్లిస్తాం. ప్రత్యేక హోదా వస్తేనే పన్ను రాయితీలు వచ్చి.. ఉద్యోగాల కల్పన పెరుగుతుంది. వేల కోట్ల పెట్టుబడులు వస్తే అందరికీ ఉపాధి కలుగుతుంది. తద్వారా నిరోద్యోగ సమస్య లేకుండా పోతుంది.అందుకే ప్రత్యేక హోదా పోరాటానికి అంతా ముందుకు రావాలి అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

### అగ్రి హ్యాకథాన్ ఏర్పాట్లను సమీక్షంచిన మంత్రి గంటా

బాదల్, 17వ తేదీ జరిగే ముగింపు వేడుకులకు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ అధినేత బిల్‌గేట్స్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారన్నారు. భారీ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ అగ్రి హ్యాకథాన్‌కు హాజరయ్యే అతిథులకు సాదర స్వాగతం పలికేందుకు రవాణా, వసతి, భోజన సదుపాయాలు కల్పించేందుకు, పటిష్టమైన బందోబస్తు, వేదిక నిర్మాణానికి, సిటీ బ్యూటిఫికేషన్ పనులను పలు శాఖల ఉన్నత అధికారులకు అప్పగించామని మంత్రికి తెలిపారు. అతిధులకు తగిన వసతి సౌకర్యాలు కల్పించేందుకు పలు స్టార్ హోటళ్లలో గదులను బ్లాక్ చేశామన్నారు. అనంతరం మంత్రి గంటా శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర అధికారులతో కలసి అగ్రి హ్యాకథాన్ నిర్వహించే ఎపిఐఐ గ్రౌండ్స్‌ను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు.

### పోలీసులు ప్రజలతో మమేకం కావాలి: డీజీపీ

మహేందర్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. డీజీపీగా ఉన్న అనురాగ్‌శర్మ ఈరోజు పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో మహేందర్‌రెడ్డిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన అంతకుముందు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే.

ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు సమాజ భాగస్వామ్యం అవసరం. సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టడంలో ఎంతో సహకారం లభిస్తుంది. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉన్నతికి ప్రభుత్వం పూర్తి

సహకారం అందిస్తోంది. హైదరాబాద్ నగరంలో నేనుసైతం ప్రాజెక్టు అద్భుత ఫలితాలు ఇచ్చింది అన్నారు.

**మూడు రోజుల పర్యటనకు గాను ఫిలిప్పీన్స్‌కు ప్రధాని**

భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

మోదీ ఫిలిప్పీన్స్ పర్యటన ఇలా..

రెండు శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనడానికి ముందు, నవంబర్ 13న ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డుట్రెర్టోతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అదే రోజు, ఆసియాన్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ప్రధాని పాల్గొంటారు. నవంబర్ 14న మనీలాలో జరగనున్న ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం సదస్సులో పాల్గొంటారు. ఆసియాన్ సభ్య దేశాలతో భారత వాణిజ్య సంబంధాలను మరింత బలపరిచే విధంగా చర్చలు జరుపుతారు. మనీలాలోనే అదే రోజు 15వ ఇండియా-ఆసియాన్ సమ్మిట్, 12వ తూర్పు ఆపియా సమ్మిట్‌లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా ఫిలిప్పీన్స్‌లో ఉన్న భారతీయులను ప్రధాని మోదీ కలుస్తారు.

## గౌరీ లంకేశ్‌ను ఎవరు చంపారో తెలుసు..!

బెంగళూరు: సంచలనం సృష్టించిన ప్రముఖ కన్నడ జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్యపై కర్ణాటక హోంమంత్రి రామలింగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తాజాగా చర్చనీయాంశమైంది. గౌరీ లంకేశ్‌ను హత్య చేసిందెవరో తనకు తెలుసని, త్వరలోనే వారిని పట్టుకుంటామని పేర్కొన్నారు. బెంగళూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. గౌరీ లంకేశ్‌ను ఎవరు హత్య చేశారో తెలిసింది. సిట్ అధికారులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆ వివరాలను వెల్లడించలేను. మరి కొన్ని వారాల్లోనే హంతకులను పట్టుకుంటాం అని అన్నారు. అయితే ఎన్ని వారాలు అని మంత్రి స్పష్టంగా చెప్పలేదు గానీ.. నిందితులను కచ్చితంగా అరెస్టు చేస్తామని వెల్లడించారు.

సెప్టెంబర్ 5న గౌరీలంకేశ్ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బెంగళూరులోని ఆమె ఇంటి ముందే గుర్తుతెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గౌరీ లంకేశ్ హత్య ఘటనలో నిందితుల వివరాలు చెప్పిన వారికి రూ. 10లక్షల రివార్డు అందిస్తామంటూ ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది.

## డెంగీ నియంత్రణ కార్యక్రమాల తనిఖీ

చెన్నై : ముత్తుకృష్ణాపురంలోని గృహ సముదాయాల్లో డెంగీ నియంత్రణ కార్యక్రమాలను తూత్తుకుడి జిల్లా కలెక్టరు వెంకటేశ్, కార్పొరేషన్ కమిషనర్ అల్బీ జాన్ వర్గీస్‌లు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఉందని, జ్వరం బాధితుల వివరాలను, డెంగీ నియంత్రణ చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు, వైద్యులు, గ్రామాల్లో ఉండే నర్సులు తమకు అందజేయాలని సూచించారు. అంతేకాకుండా డెంగీ నియంత్రణపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టరు వెంకటేశ్, కమిషనర్ వర్గీసతో పాటు ఇతర అధికారులు ఇళ్లను తనిఖీ చేశారు.

# ప్రభుత్వ హాస్పటల్స్‌లో సెక్యూర్టీగార్డులకు బకాయిపడ్డ జీతాలు వెంటనే చెల్లించాలి

విశాఖపట్నం : వివిధ ప్రభుత్వ హాస్పటల్స్ అయిన కెజిహెచ్, టిబి, ఇఎన్‌టి, మెంటల్‌కేర్, ఆర్‌సిడి, విమ్స్ హాస్పటల్స్ నందు పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు గత 5 నెలల నుండి బకాయిపడ్డ జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు.

సెక్యూరిటీ గార్డులకు ఇస్తున్న జీతాలు చాలా నామమాత్రంగా ఉన్నాయి. వీరిని ప్రభుత్వం కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ శెలవులు వంటివి అమలు చేయటం లేదన్నారు. రోజుకి 10గంటలు పనిచేయించుకుంటున్నారు. ప్రతీనెలా జీతాలు వస్తేనే బ్రతకలేని పరిస్థితుల్లో 5నెలల నుండి జీతాలు లేకపోతే ఎలా బ్రతకాలన్నారు ఇంటి అద్దెలు, స్కూల్‌ఫీజులు, కిరణాసామాన్లు వంటి ఖర్చులు ఎలా భరించాలన్నారు. హాస్పటల్స్ యొక్క సూపరిండెంట్స్ మరియు జిల్లా కలెక్టర్ తక్షణమై జోక్యం చేసుకొని సెక్యూరిటీ గార్డుల యొక్క బకాయి పడ్డ 5నెలల జీతాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు.

జీతాలు సక్రమంగా చెల్లించని కాంట్రాక్టర్ యొక్క టెండర్‌ను రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు.

# 37 వార్డ్‌లో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం




విశాఖపట్నం : విశాఖపట్నం 37 వార్డ్ శ్రీనివాసనగర్‌లో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అద్వర్యంలో తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేసి స్వర్గీయ నందమూరి తారక రామరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేద ప్రజలకు అండదండ తెలుగుదేశం పార్టీనని నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి మనం అండదండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవలనారాయణ స్వామి, రొంగలి మహేశ్వరరావు, సిరసపిల్లి సత్యనారాయణరాజు, వడ్డే సత్యనారాయణ, బోకం స్వామి, గురు ఈశ్వరరావు, ఈతలపక చంటి, శకుంతల, కనక రత్నం, పద్మ వతి, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా ఉచితంగా మందు పంపిణీ


కాకినాడ : రోటరీ స్మార్ట్‌సిటీ క్లబ్, ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్ రంగరాయ మెడికల్ కాలలేజి, పి.ఆర్.కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14న స్థానిక పి.ఆర్. కాలేజీ పూర్వవిద్యార్థుల సమావేశ మందిరంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు వాకచర్ల రవి తెలిపారు. దీనికి సంబంధించి ప్రత్యేక కరపత్రాలను అధ్యక్షులు వాకచర్ల రవి, కార్యదర్శి కురెళ్ళ సూర్యనారాయణ, డైరక్టర్లు సాలగ్రామ లక్ష్మి ప్రసన్న, గుప్తలు ఆవిష్కరించారు. 14 ఉదయం 7.30 గం॥ నుండి మధ్యాహ్నం 10.30 గం॥ వరకు షుగర్ వ్యాధిపై అగాహనాకార్యక్రమం పలువురు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా సుమారు 600మందివరకు మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పేక్రియాస్ స్టైమిలేటర్ హెర్బల్ మెడిసన్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక శిభిరాన్ని జిల్లా ఎస్.పి. విశాల్ గున్ని ప్రారంభిస్తారని ప్రత్యేక అతిధులుగా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపరిండెంట్ డా. ఎన్. రాఘువేంద్రరావు, రంగరాయ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి డా. బి. సౌభాగ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అకడమి డా. జి. కృష్ణబాబు, రోటరీ పూర్వపు గవర్నర్ డా.ఎస్.వి.ఎస్. రావు, పి.అర్.కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు భామిరెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చప్పిడి కృష్ణ ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డా. హరనాథరాజ పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా ఆయుర్వేద రంగంలో విశేష కృషిచేసిన ఆయుర్వేద వైద్యనిపుణులు శ్రీ లోల్ల రామచంద్రరావు (కాకినాడ), డా. పెద్దింటి సీతారామ భార్గవ్ (కోరుకొండ), డా. అల్లంరాజు సోమేశ్వరరావు (యు.కొత్తపల్లి)లను ఈ సందర్భంగా సత్కరించడం జరుగుతుందన్నారు.

ఇతర వివరాలకు డా. హరినాథరాజ 7032716189, వాకచర్లరవి 9848061393 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ శిభిర నిర్వాహణకు ఎటువంటి రుసుము నిర్ధేశించబడలేదని ప్రజలందరూ ఉచితంగా సేవలు పొందవచ్చని చెప్పారు.

# ఆకట్టుకున్న దక్షిణ భారతదేశ స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు






విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా మహా నగర విశాఖపట్నంలో దక్షిణ భారతదేశ స్థాయిలో దేశభక్తి బృందగాన పోటీలను ఆంధ్ర విశ్వ కళా పరిషత్తులో గల వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించినాము. ఈ పోటీలకు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలనుండి పాల్గొని జాతీయ దేశభక్తి, జాతీయ సంస్కృత మరియు ప్రాంతీయ భాష, జానపద గీతాలను శ్రావ్యంగా ఆలపించి వారి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.ఎస్.అవధాని జ్యోతిని వెలిగించి ప్రారంభించగా బి.వి.పి. నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ జైన్ త్రివర్ణ రంగులతో కూడిన బెలూన్‌లను ఎగురవేసి దక్షిణ భారతదేశ స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలకు శుభారంభం చేశారు. తదుపరి బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు హాజరైయ్యారు.

అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశంలో పుట్టిన ప్రతి విద్యార్థి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. దక్షిణ భారతదేశ స్థాయిలో దేశభక్తి బృందగాన పోటీలను నిర్వహించిన భారత వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ సభ్యులను అభినందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.నాగేంద్ర కుమార్ విద్యార్థులు సంస్కారవంతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మరో ప్రత్యేక ఆహ్వానితులు ఉడా వైస్ చైర్మన్ పి.బసంత్‌కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్థాయిలో భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. భారత్ వికాస్ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.దౌలత్‌రావు సభాధ్యక్షులుగా వ్యవహరించగా గౌరవ అతిథులుగా ఎస్.ఎన్.పాండా, ఆర్.సి.జైన్, ఓ.నరేష్ కుమార్, ఆర్.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ ఎన్.జి.ఎస్.సి. చైర్మన్ పి.సత్యనారాయణ, ప్రాంతీయ స్థాయి పోటీల ప్రతినిధులు వి.సన్యాసిరాజు, ఎం.వి.సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, టి.హేమచంద్రరావు, మీడియా ఇన్‌చార్జి ఎం.వి.రాజశేఖర్, బి.వి.పి. నగర శాఖ కోశాధికారి ఎన్.వి.సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మైక్యూర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాఖపట్నం : సిరిపురంలో ఉన్న ఆకాశవాణి కేంద్రంలో మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మైక్యూర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచిస్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని ఆకాశవాణి డిప్యూటీ డైరెక్టర్ ఇంజనీర్ రామకృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు పార్థసారథి బృందం 35 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో నిర్వాహక అధికారి బివి సత్యారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అకాశవాణి కేంద్రంలో సిబ్బందికి సాధారణ వ్యాధులతోపాటు రాండమ్ బ్లడ్‌షుగర్, ఈసీజీ, బీపీ, పొదుపు, బరువు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పార్థసారధి మెరెగైన అరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు.

# డపింగ్ యార్డ్ ను సందర్శించిన సోషల్ వేల్ ఫెయిర్ డైరెక్టర్

భీమునిపట్నం : భీమునిపట్నం జోన్ నమ్మివానిపేటలో గల కంపోస్ట్ యార్డ్‌ను ఈ సోషల్ వేల్‌ఫెయిర్ డైరెక్టర్ డి.వి.రమణ మూర్తి మరియు , ఎస్ .మోహనరావు డైరెక్టర్ అఫ్ ట్రెజరీస్ ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఇరువురు సందర్శించారు. కంపోస్ట్ యార్డ్ నందు నిర్వహించుచున్న వేరిమ్మి కంపోస్టు, వింగ్రో కంపోస్టు తయారి మొక్కలు, కూరగాయలు పెంపకం పరిశీలించారు అనంతరం సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ పార్క్‌గా ఇంకను అభివృద్ధి చేయుటకు తగు సూచనలు ఇచ్చారు అనతరం. అక్కడ వున్న పార్క్‌లో మొక్కలు నాటారు కార్తీకమాసం వనబోజన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో భీమిలి జో నల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, సానిటరి ఇన్స్పెక్టర్ రవికుమార్, జోనల్ ఆఫీసు వాటర్ సప్లై ఎ .ఇ , డి.ఇ, సిబ్బంది, సానిటేషన్ ఇనస్పెక్టర్ రవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ హింది ప్రేమీ మండలి ఆద్వర్యములో ఉచిత హిందీ శిక్షణా తరగతులు ప్రారంభం

భీమునిపట్నం : దక్షిణ భారత హింది ప్రచార సభ చెన్నయి నిర్వహించే హిందీ పరిక్షలు పరిచయ, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర , ప్రవేసిక, విసారాదా ఉత్తరార్ధ, పూర్వార్ధ, మొదలగు పరిక్షలకు ఆదర్శ హింది ప్రేమీ మండలి అద్వర్యములో ఉచిత హిందీశిక్షణా తరగతులు స్థానిక నెహ్రు స్కూల్‌లో మరియు కస్తూరిభా పాఠశాలలో ప్రారంభం అయ్యాయి. ప్రతినెల రెండవ శనివారం, ఆదివారం, ప్రభుత్వ సెలవు దినములలలో శిక్షణ ఇస్తామని ఆదర్శ హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు తెలిపారు.

# ఆంధ్రా బ్యాంక్ చిల్లరనాణెముల పంపిణీ




విశాఖపట్నం : పెద్దవాల్తేరు రైతు బజారులో ఆంధ్రా బ్యాంక్, చినవాల్తేరు ఈస్ట్‌పాయింట్ కాలనీ శాఖవారు ఆదివారంనాడు రైతుబజారులో వినియోగదారులకు, రైతులకు చిల్లరనాణాముల సౌకర్యం కోసం సుమారు ఐదు లక్షల రూపాయల చిల్లరిని పెద్దనోట్లకు పంపిణీ చేశారు. బజారులో రైతులే కాకుండా కొనుగోలుకు వచ్చిన వినియోగదారులు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని బ్యాంకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం కోటిరెడ్డి, ఎజిఎం బాబూజీ, సిఎం శ్రీధర్, బ్రాంచి మేనేజర్ వి. నాగరాజు, వి. శ్రీనివాసరావు, వసంతరావు, సుభద్ర, చిత్రబిందు, లక్ష్మీ తదితరు బ్యాంక్ సిబ్బంది మరియు ఎస్టేట్ అధికారి టి.వై. నాయుడు, ఎం ప్రసాద్, హేతుప్రసాద్, సాహు తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్యతో ఉన్నత శిఖరాలకు

## ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అప్పలనాయుడు

రాజానగరం : క్రమశిక్షణ, సంస్కారంతో పాటు ఆచరణాత్మక విద్యతో వైద్య విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు పేర్కొన్నారు. రాజానగరంలోని లెనోరా దంత వైద్య కళాశాల స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అప్పలనాయుడు హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ, పీజీ దంత వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. వైద్యుడు దైవంతో సమానమని అటువంటి వృత్తిలో ఉంటూ రోగులకు సహనంతో చికిత్సనందించాలన్నారు. వైద్య వృత్తి గొప్పతన్నాన్ని వివరించారు. మరో ముఖ్యఅతిథి చెరుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యుడు రోగిని ప్రేమించినప్పుడే ఆ వృత్తికి అర్థం, పరమార్థం ఉంటుందన్నారు. ఆమెరికా దేశాలలో దంత వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ ఈసీ మెంబర్ డాక్టర్ టి.మురళీ మోహన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రమేష్‌కిషోర్, లెనోరా ఛైర్‌పర్సన్ కె.నాగమణి తదితరులు మాట్లాడారు. అనంతరం కేఎల్‌ఆర్ విద్యాసంస్థల గవర్నింగ్ సభ్యుడు శంకర్‌రెడ్డి, కార్యదర్శి వై.మధు సూదనరావు, డెరెక్టర్ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపల్ విశ్వప్రకాశ్ శెట్టి, కళాశాల అధ్యాపకులు, సీనియర్ వైద్యులు డిగ్రీలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారుడు రమేష్ చేసిన మిమిక్రీ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.


# స్వర్గీయ ఇందిరాగాంధీ శత జయంత్యుత్సవం సందర్భంగా 19న వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



విశాఖపట్నం: దేశం గర్వించదగ్గ మహిళ ఇందిరమ్మ అని ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ శత జయంత్యుత్సవాల్లో భాగంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విద్యార్థులకు ఇందిరమ్మ చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలను పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఇందిరమ్మ తండ్రి జవహర్‌లాల్ నెహ్రూను ఆంగ్లేయ పాలకులు జైలులో ఉంచిన కాలంలో ఇందిరమ్మకు ఒక లేఖను రాశారు. ఆ లేఖను చూసిన ఇందిరమ్మ పసి హృదయం ఒక్కసారిగా స్పందించి దేశం కోసం నేనూ కూడా పోరాటం చేయాలని తలచి తన తోటిపిల్లలందరితో వానరసేన పేరుతో ఉద్యమానికి నాంది పలికారని చెప్పారు. నాటి నుండి మరణించేవరకు కూడా ఈ దేశానికి ఇందిరమ్మ అంకితమయ్యారని అన్నారు. నవంబర్ 19న శతజయంత్యుత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న తరుణంలో నగరంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ చిన్నతనం నుంచి దేశానికి ఏ రకమైన సేవలందించారో నేటి తరంవారికి తెలిసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. పోటీల్లో విజేతలకు నవంబర్ 19న నగర కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించనున్న ఇందిరమ్మ శతజయంతి కార్యక్రమంలో బహుమతులతో పాటు పీసీసీ అధ్యక్షులు సంతకంతో కూడిన ధ్రువీకరణ పత్రం ప్రదానం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, సీనియర్ నేత వజ్జిపర్తి శ్రీనివాస్, పీసీసీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు కంటుమచ్చు తాతారావు, గుత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సమయం సద్వినియోగంద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు : యండమూరి

## రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా యండమూరి జన్మదిన వేడుకలు




కాకినాడ : జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే సమయం వినియోగంపట్ల సరియైన అవగాహన కలిగివుండాలని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. రోటరీ కాకినాడ ఆధ్వర్యంలో స్థానిక సూర్యకళామందిరంలో నిర్వహిస్తున్న ఇంపాక్ట్ శిక్షణా శిభిరం మూడవరోజు అయిన ఆదివారం యండమూరి వీరేంద్రనాథ్ ప్రసంగిస్తూ ఇటీవల ప్రసారమవుతున్న సీరియల్స్ ప్రభావం కుటుంబ సభ్యులపైన ఉండడం వల్ల పిల్లల ఎదుగుదల విషంపట్ల పేరెంట్స్ శ్రద్ధ పూర్తిగా లేకపోవడంవల్ల దుష్ప్రభావాలకు లోనవుతున్నారని అన్నారు. పిల్లలకు చిన్నతనంనుండే భారతీయ పురాణ ఇతిహాస విషయాలను నేర్పించడంతోపాటు, పిల్లలు విద్యపట్ల ఏవిధంగా ఉన్నారన్నది కనీసం గమనించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాత్రిపూట పడుకునేముందు 15 నిమిషాలపాటు చదివి వెంటనే పడుకోవడంద్వారా వారిలో జ్ఞాపక శక్తి అధికంగా ఉంటుందని చెప్పారు. కమ్యునికేషన్ స్కిల్స్‌లో నేటి విద్యార్థులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని సమయస్ఫూర్తి ఉన్నప్పటికి సమాధానాలు తెలిసినప్పటికి అప్పటికప్పుడు వాటినిచెప్పడంలో మర్చిపోవడంవల్ల వచ్చే అవకాశాలు చేజార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. చాలామందిలో జ్ఞానం ఉన్నప్పటికి వాటి వినియోగం విషయంలో ఆలశ్యం చేస్తూ ఉంటారని నాలెడ్జిలో చిన్న చిన్న విషయాలనుకూడా సమయానుకూలంగా ప్రస్థావించడం వల్ల అనేక ప్రయోజనాలను పొందగలరని చెప్పారు. కోరికలు ప్రతీఒక్కరికి ఉన్నప్పటికి వాటి లక్ష్యాన్ని చేరుకోవడంలో సరియైన గమ్యం లేకపోతే వాటివల్ల పొందే ప్రయోజనం సాధించలేమని చెప్పారు. అనేకమంది వారి వారి లక్ష్యాలను చేరుకోవడంలో బీదవారుసైతం చేసిన ప్రయత్నాలు వాటివల్ల పొందిన పేరు ప్రఖ్యాతలను పొందుపర్చే షార్ట్‌ఫిలింమ్స్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఇంపాక్ట్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు

# విజయభాను సంపాదకీయం

## అభివృద్ధికి అభయం

పెట్టుబడుల ప్రవాహం పెరుగటం హర్షణీయమే అయినా, దాంతోనే అంతా అయిపోదు. పెట్టుబడులతో కొత్త ఉత్పత్తు లు, వినియోగంలోకి వస్తాయి. వినిమయ వస్తువులు తమదైన అభిరుచి అలవాట్లను, కొత్త సం స్కృతిని కొనితెస్తాయి. దీంతో సంక్లిష్ట జీవనవిధానం ఉనికిలోకి వచ్చి సమాజంలో సరికొత్త సవాళ్లు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే స్థానిక అవసరాలను, ప్రజల సాంస్కృతిక జీవన పరిస్థితులను పరిరక్షించే చర్యలను చేపట్టాలి. లేనట్లయితే ఆయా సామాజిక సమూహాలు తీవ్రమైన ఆర్థిక సంస్కృతిక సంక్షోభంలో చిక్కుకునే ప్రమాదం ఏర్పడుతుంది. పెట్టుబడుల కోసం మన ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ఫలితం కనిపిస్తున్నది. వ్యాపార అనుకూలత కలిగిన ప్రాంతాల్లో మన దేశం గత స్థానాలను మెరుగుపర్చుకొని వందో స్థానంలో నిలిచింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థిక వ్యవస్థ కుదేలై వృద్ధిరేటు కుంటుపడిందన్న విమర్శలు ముసురుకుంటున్న వేళ మోదీ సర్కార్‌కు పెద్ద ఊరట లభించింది. వ్యాపారాలు సులువు గా నిర్వహించుకోవటానికి అనువైన దేశాల జాబితాలో భారత్ ఏకంగా ముప్పై స్థానాలు ఎగబాకి వందో ర్యాంకును కైవసం చేసుకున్నది. మోదీ ప్రభుత్వం గత మూడేండ్లుగా అనుసరిస్తున్న సంస్కరణలే ఇందుకు దోహదం చేశాయని ప్రపంచబ్యాంకు కితాబిచ్చింది. 2003 నుంచి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న 37 సంస్కరణల్లో గత మూడేండ్లలోనే సగం సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చింది. దీంతో వ్యాపారాలకు అనుకూలత అంశాల్లో 190 దేశాల్లో భారత్ వందో స్థానం దక్కించుకున్నది. గత కొన్నేండ్లుగా ప్రపంచీకరణ నేపథ్యంలో సరళీకృత ఆర్థిక విధానాలు అవలంబిస్తున్నా భారత్‌కు వ్యాపార అనుకూల స్థానం 130కి దాటలేదు. కానీ సులువుగా వ్యాపారాలను నిర్వహించుకునేందుకు అతి ముఖ్యమైన పది సంస్కరణల్లో ఎనిమిదింటి ని భారత్ అమలు చేయటంతో 30 స్థానాలను మెరుగుపర్చుకున్నదని ప్రపంచబ్యాంకు వెల్లడించింది. ఈ స్థాయిలో వ్యాపారానికి అనుకూలతను సాధించిన పెద్ద దేశాల్లో మనదొక్కటే ఉన్నది. ప్రపంచంలో అత్యంత సులువుగా వ్యాపారాన్ని నిర్వహించుకునేందుకు వీలు కల్పించే దేశాల్లో న్యూజిలాండ్ అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత స్థానాల్లో సింగపూర్, డెన్మార్క్, దక్షిణకొరియా, హాంకాంగ్, అమెరికా, బ్రిటన్‌లు ఉన్నాయి. పొరుగు దేశం చైనా మనకన్నా ముందు 78వ స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 147వ స్థానంలో నిలిచి మనకన్నా వెనుకబడింది. మొత్తం మీద పెట్టుబడులను ఆకర్షించటానికి, వ్యాపార అనుకూలతలను ఏర్పరుచటానికి భారత్ పట్టు విడువకుండా దశాబ్దాలుగా చేస్తున్న కృషికి ఫలితం దక్కింది. ఈ నేపథ్యంలోనే ప్రపంచబ్యాంకు పరిశీలనలో సులభతర వ్యాపార నిర్వహణలో అవసరమైన అనుమతులు, లైసెన్సింగ్ విధానం, ప్రభుత్వ సహకారం తదితర అంశాల ఆధారం గా ర్యాంకులను ప్రకటించే ఈవోడీబీ ర్యాంకు తెలంగాణకు అనుకూలంగా వచ్చే పరిస్థితి పుష్కలంగా కనిపిస్తున్నది. రాష్ట్ర సాధన తర్వా త రాష్ట్ర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తు న్న కృషి ఎనలేనిది. టీఎస్ ఐపాస్ ఏర్పాటుచే సి, పెట్టుబడులతో వచ్చేవా రికి సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులను చేతిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నది. ఈ క్రమంలోనే మన హైదరాబాద్ అనేక సందర్భాల్లో అంతర్జాతీయ సం స్థలతో ప్రశంసలందుకున్నది. పది హేనేండ్ల కిం దట వ్యాపారం ప్రారంభించాలం టే 127 రోజులు పడితే, అదిప్పుడు 30 రోజులకు తగ్గిం ది. దీంతోపాటు అనుమతుల ప్రక్రి య, పన్ను ల చెల్లింపులు సరళం చేయటం, రుణం సులువుగా లభించటం, మైనారిటీ వాటాదార్ల ప్రయోజనాలను పరిరక్షించటం, సరిహద్దులో వాణిజ్యం, దివాలా ప్రక్రియను సులువు చేయ టం లాంటి సంస్కరణలు భారత్‌ను పెట్టుబడులకు, వ్యాపారాలకు స్వర్గధా మం చేశాయి. ఈ కోవలోనే రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు కూడా సత్ఫలితాలిస్తున్నా యనటానికి నిదర్శనంగా అంతర్జాతీయ వ్యాపార, ఉత్పత్తి సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించాయి. మరెన్నో ముందుకు వస్తున్నాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో దాదాబాయి నౌరోజీ విదేశీ పెట్టుబడులను కాలసర్పాలుగా అభివర్ణించారు. విదేశీ పెట్టుబడులు తమ దోపిడీతో ఈ దేశ ప్రజల మూలుగులను పీల్చేస్తాయిని వ్యతిరేకించారు. కానీ కాలం మారింది. కాలంతో పాటు మనుషులు మారాలి. పాలక విధానా లూ మారాలి. పాతనే పట్టుకుని కూర్చుంటే ఆధునిక ప్రపంచంలో అభివృద్ధిలో వెనుకబడిపోయి నగుబాటయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు. అయితే తీసుకుంటున్న చర్యలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగటం హర్షణీయమే అయినా, దాంతోనే అంతా అయిపోదు. పెట్టుబడులతో కొత్త ఉత్పత్తు లు, వినియోగంలోకి వస్తాయి.

# ముష్రరఫ్ కూటమికి స్పందన కరువు



ఇస్లామాబాద్ : ఎలాగైనా తిరిగి అధికారంలోకి వద్దామని భారీ వ్యూహరచన చేసిన మాజీ సర్వసైన్యాధ్యక్షుడు పర్వేజ్ ముష్రరఫ్‌కు ఊహించని ఝలక్. ఆయన కొత్తగా ప్రకటించిన అవామీ ఇత్తెహాద్ కూటమిలో చేరేందుకు పలు కీలక పార్టీలు విముఖత వ్యక్తంచేశాయి. షరీఫ్ పార్టీ ముస్లిం లీగ్‌ను ఎదుర్కొనేందుకు ముషారఫ్ శనివారం పాకిస్థాన్ అవామీ ఇత్తెహాద్ మహా కూటమిని ఏర్పాటు చేశారు. పీఐఏకు 74 ఏళ్ల ముష్రరఫ్ సారథ్యం వహిస్తుండగా.. ఇక్బాల్ దార్ సెక్రటరీ జనరల్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు దుబాయ్‌లో ఉన్న ముష్రరఫ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు పార్టీలకు విజ్ఞప్తి చేశారు కూడా. పాకిస్థాన్ తెహ్రీక్-ఐ-ఇన్సాఫ్ (పీటీఐ) , ముత్తాహితా క్వామి మూవెంట్ (ఎంక్యూఎం), పాక్ సర్జామీన్ పార్టీ (పీఎస్‌పీ), మజ్లిస్ వహెదత్-ఈ-ముస్లిమీన్(ఎండబ్ల్యూఎం), సున్ని ఇత్తెహాద్ కౌన్సిల్(ఎస్ఐసీ) ఇలా 23 పార్టీలను తమతో చేతులు కలపాల్సిందిగా ముష్రరఫ్ కోరారు. అయితే ఆయా పార్టీలు మాత్రం అందుకు సుముఖత వ్యక్తం చేయట్లేదు. ముఖ్యంగా బలమైన ప్రతిపక్షమైన మాజీ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పీటీఐ ఈ విషయంలో ప్రత్యక్షంగా ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, పంజాబ్ బహిరంగ సభలో ఇమ్రాన్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే త్వరగతిన ఎన్నికలు జరగాలని... ఆ పోరాటంలో స్వచ్ఛరాజకీయాలకే తాము ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగతా పార్టీలు కూడా వెనకంజ వేశాయన్నది స్పష్టమౌతోంది. ఏది ఏమైతేనేం ముష్రరఫ్ మహాకూటమి ఘోరంగా విఫలమైందని రెండో రోజే రాజకీయ విశ్లేషకులు నిర్ధారించారు.

# మొబైల్ ఫోన్ వాడారో జాగ్రత్త : హైకోర్టు



బెంగళూరు : పని వేళల్లో మొబైల్ ఫోన్లను వాడవద్దని తన సిబ్బందికి కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హెచ్ జీ రమేశ్ గత నెల 30న ఈ మేరకు ఓ సర్క్యులర్ జారీ చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మొబైల్ ఫోన్లను వాడటం వల్ల అత్యంత విలువైన కార్యాలయపు పని సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర సిబ్బందికి కూడా ఇబ్బందికరంగా ఉంటోందని, పని మీద ధ్యాస పెట్టడానికి వీలవడం లేదని తెలిపారు. ఈ ఆదేశాలను పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# అతడు పొట్టి, లావు అని నేనన్నానా..!

### కిమ్ జోంగ్ ఉన్‌పై ట్రంప్ విమర్శలు



హనోయి: అమెరికా, ఉత్తరకొరియా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక ఆ దేశాల అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్.. కిమ్ జోంగ్ ఉన్ అయితే మాటలతోనే యుద్ధానికి దిగుతున్నారు. ఆ మధ్య ట్రంప్ మతిస్తిమితం లేని వారంటూ కిమ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అగ్రరాజ్య అధ్యక్షుడిపై వ్యక్తిగత విమర్శలకు దిగారు కిమ్. ట్రంప్ ముసలివారు అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనని నేను ఎప్పుడైనా పొట్టివాడు అని అన్నానా అంటూ ట్విటర్ వేదికగా కిమ్‌పై విరుచుకుపడ్డారు.

నన్ను ముసలివాడు అంటూ కిమ్ జోంగ్ ఉన్ ఎందుకు అవమానిస్తున్నారు. ఆయనను నేను ఎప్పుడైనా పొట్టి, లావు అని అన్నానా? ఆయనకు స్నేహితుడిగా ఉండేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నా.. ఎప్పుడో ఒకప్పుడు అది జరుగుతుందేమో! అని ట్రంప్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం ట్రంప్ ఆసియాలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే జపాన్, దక్షిణకొరియా, చైనాలో పర్యటించిన ట్రంప్ ప్రస్తుతం వియత్నాంలోని హనోయిలో ఉన్నారు.

## రాజస్థాన్‌లో మళ్లీ గోసంరక్షణ దాడులు

అల్వార్: రాజస్థాన్‌లో మరోసారి గో సంరక్షణ పేరుతో దాడులు జరిగాయి. ఆవులను అక్రమంగా తరలిస్తున్నాడంటూ ఓ వ్యక్తిపై కొందరు దాడికి పాల్ప డ్డారు. ఈ ఘటనలో సదరు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. అల్వార్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. అల్వార్‌లోని ఫహరీ గ్రామానికి చెందిన ఉమర్ ఖాన్, తహీర్ ఖాన్ అనే ఇద్దరు వ్యక్తులు ఆవులను తరలిస్తుండగా గోసంరక్షణ కార్యకర్తలు దాడి చేశారు. తీవ్రంగా కొట్టడమేగాక.. వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఉమర్ అక్కడికక్కడే మృతచెందగా.. తహీర్ గాయపడ్డాడు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే ఈఘటనపై ఇంతవరకూ పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. దాడిపై బాధితుల కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రణాళిక ప్రకారమే ఉమర్‌ను హత్య చేశారని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు.

# కవి సమయం

## విరాట్పురుషుని విశ్వరూపం

విరాట్ స్వరూపంలో భూత, భవిష్యత్, వర్తమాన విశ్వం అంతా కనపడుతుంది
1. ఆవరణాలు : ఇవి విరాట్పురుషుని శరీరాన్ని కప్పి ఉన్నాయి.
భూమి, నీరు, వాయువు, ఆకాశము, అహంకారము, మహత్తత్వము
యీ శరీరంలో ధారణకు ఆశ్రయమైన విరాట్పురుషుడు ప్రకాశిస్తున్నాడు
ఆ మహాత్ముని అరికాలు - పాతాల లోకం
కాలిమునివ్రేళ్లు, మడమ, చీల - రసాతలం,
మండలు - తలాతలం
పిక్కలు - సుతలం
మోకాళ్లు- వితలం, అతలం
కటి ప్రదేశం - మొలభూతలం
బొడ్డు - ఆకాశం
వక్షస్థలం - గ్రహాలు, తారకలు, నక్షత్ర లోకం
మెడ - మహర్లోకం
ముఖం - జనలోకం
శిరస్సు - సత్యలోకం
భుజదండాలు - ఇంద్రాదులు
చెవులు, దిక్కులు - శ్రోత్రం శుధం
ముక్కుపుటాలు - అశ్వినీ దేవతలు
ముక్కు - గంధం
... (సశేషం)...

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : కార్తీక, తిథి : దశమి మ. 3.00
పుబ్బ మ. 3.05 వ.రా. 10.13ల 11.48
సోమవారం 13-11-2017

**మేషం** : ఉద్యోగులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసు కుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిధునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసు కుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విష యంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుం బీకులు మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపారులకు పురోభివృద్ధి. **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనం దం కలుగుతుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభించినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులు తుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవ సరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసు కుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించు నప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణి స్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బల హీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామనాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తిం చునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వ దినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వ రునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శు ద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

# సందీప్ కు ఆత్మీయ సత్కారం



విశాఖపట్నం : గీతం విశ్వవిద్యాయంలో పిహెచ్. డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న పంచకర్ల సందీప్ ను ఘనంగా సత్కరించారు . ఆదివారం ఉదయం వుడా చిల్డ్రన్స్ ఏరినాలో సందీప్ అభిమానులు ఆధ్వర్యంలో జరిగిన అభినందన కార్యక్రమానికి పలువురు హాజరై ఘనంగా సత్కరించారు. మహిళల ఉద్యోగ జీవితంలో సమతుల్యం అంశంపై పరిశోధన చేసినందుకు గాను సందీప్ కు డాక్టరేట్ లభించింది .

శ్రీకాకుళం జిల్లా ఉద్యానంలో ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడి ఇబ్బంది పడ్తున్న అంశాన్ని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళడంలో సందీప్ కీలక పాత్ర పోషించిన విషయం విదితమే . అభినంద సభకు ప్రేమ హాస్పిటల్స్ అధినేత సుంకరి ఆదినారాయణ , తెలుగుదేశం పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి , నెడకో అధ్యక్షులు పివిఎస్ఎన్ రాజు, సంకల్ప సేవా సమితి అధ్యక్షులు ఆంజనేయలు , కంపా హనకో , రిలియన్స్ జియో ఏపీ హెడ్ గౌరీ శంకర్ , రాఘవరావు , రమేష్ బొప్పన, ఇరోతి ఈశ్వరరావు, జనసేన కార్యకర్తలు , పలువురు ప్రముఖులు , గీతం విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . సందీప్ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు .




## తెరాస హయాంలోనే రైతులకు మేలు

**రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి**

జడ్చర్ల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలో వచ్చిన తెరాస ప్రభుత్వం రైతులకు చేసినంత మేలు గతంలో ఉన్న ఏ ప్రభుత్వాలు చేయలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలో రూ.4 లక్షలతో వివిధ గ్రామాలకు బీటీ రోడ్డు పనులకు మంత్రి పెద్దఆదిరాల, చిన్నఆదిరాల, గోప్లాపూర్ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం 24 గంటల వ్యవసాయ విద్యుత్తు, సాగునీరును తీసుకు వస్తున్నారన్నారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేశారని, ఇంకా రెండు పంటలకు వచ్చే సీజన్ నుంచి ఎకరానికి రూ.4వేలు చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు.

# కొప్పరపు కవుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలి




విశాఖపట్నం, : అవధానం తెలుగువారి సొత్తు. ఆ విద్యను సుసంపన్నం చేసిన పథనిర్దేశకులు కొప్పరపు కవుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి ప్రపంచానికే తలమానికమైన మన మేథోసంపత్తి భావితరాలకు అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ప్రెస్ అకాడెమీ పూర్వపు అధ్యక్షులు డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వర రావు సూచించారు. కొప్పరపు కవుల జయంతి, 'శ్రీ కొప్పరపు కవుల సాహిత్య సర్వస్వం' గ్రంథావిష్కరణ ఆదివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొత్తూరి మాట్లాడుతూ ఈ తరానికి అంతగా పరిచయం కొప్పరపు సోదర కవి ద్వయం వేంకట సుబ్బరాయ కవి (1885-1932) , కొప్పరవు వేంకట రమణ (1887-1942)ల మూడు దశాబ్ధాల అప్రతిహత సాహితీ ప్రస్థానం 1897లో నరసారావు పేటలో ప్రారంభించి నేటికి 120 ఏళ్లు పూర్తయిన సందర్భం తెలుగుజాతికి రోమాంఛితమన్నారు. కొప్పరపు కవుల సాహిత్యాన్ని 15ఏళ్ల నిరంతర శోధనతో వెలికి తీసి, శ్రీ కొప్పరపు కవుల సాహిత్య సర్వస్వం గ్రంధంగా వెలువరించడం ఒక అపురూప చారిత్రక సందర్భమన్నారు.

సభాధ్యక్షులు సాక్షి మీడియా గ్రూప్ ఎడిటోరియల్ డైరెక్టర్ డాక్టర్ కె. రామ చంద్ర మూర్తి మాట్లాడుతూ కొప్పరపు కవుల 120 వసంతాల కవితా ప్రస్థానం, జయంతి వేడుక, గ్రంథ ప్రచురణ వంటి బృహత్తర కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మాశర్మ ఒక్కరే సైన్యంగా కొప్పరపు కవుల సాహిత్య సర్వస్వాన్ని సేకరించి గ్రంథస్థం చేయడం విశ్వవిద్యాలయంల్లో పరిశోథక డాక్టరేట్లకంటే గొప్ప లక్ష్య సాథనగా ఆయన అభివర్ణించారు. ఇకనైనా ప్రభుత్వాలు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఆ మహనీయుల చరిత్రకు సముచిత గౌరవం కల్పించాల్సిన అవసరముందన్నారు. గంటకు 500 పద్యాల వేగం, గంట నిడివిలోనే ప్రబంధాన్ని ఆశువుగా చెప్పడం, ఒక రోజులో శతావధానం చేయడం వంటి నురుపమాన ప్రతిభామూర్తులు కొప్పరపు కవులకు చరిత్రలో దక్కాల్సిన ప్రాచుర్యం దక్కలేదనే విమర్శకుల వాదన కొట్టిపారేయలేమని డాక్టర్ డీవీ సూర్యారావు తన గ్రంథ సమీక్షలో పేర్కొన్నారు. అనితర సాధ్యమైన కొప్పరపు కవుల చరిత్ర వివిధ స్థాయిలలో పాఠ్యాంశాలుగా పెట్టి మరుగున పడుతున్న వాస్తవాలను రేపటి తరాలకు పదిలంగా అందించాల్సిన బాధ్యత అందరూ గుర్తెరగాలని ప్రఖ్యాత సినీ గేయ రచయిత డాక్టర్ సుద్ధాల అశోక తేజ అభిప్రాయపడ్డారు.

స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుండి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహా నేతల మన్ననలందుకున్న కొప్పరపు కవులు ప్రాత:స్మరణీయులన్నారు. విశ్వనాథ సత్యనారాయణ, మహాకవి శ్రీశ్రీ, గుర్రం జాషువా, కావ్యకంఠ, వేటూరి ప్రభాకర శాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం, కాళ్లకూరి నారాయణ రావు వంటి కవి,పండిత దిగ్గజాలు వేనోళ్లప్రశంసించిన కొప్పరపు కవుల భారీ విగ్రహాలను నూతన రాజథాని అమరావతి, కృష్ణా నదీ తీరాలలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరలో నెరవేరతాయన్న ఆశాభావాన్ని మాశర్మ తన నివేదికలో వ్యక్తం చేశారు.

# కట్టుకున్న భర్తే కాలయముడు

## నిందితుడి వివరాలు వెల్లడించిన డీసీపీ చంద్రారెడ్డి



బీబీనగర్ : ప్రేమించి.. పెద్దలను ఎదిరించి పెళ్లాడిన భర్తే భార్య పాలిట కాలయముడయ్యాడు. నూరేళ్లపాటు కలిసి ఉండాల్సిన బంధం మూన్నాళ్లకే చెదిరిపోయింది. గత నెల అక్టోబరు 29న బీబీనగర్ మండలం నెముగొముల శివారులో జరిగిన హత్య కేసు వివరాలను బీబీనగర్ పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ డీసీపీ రాంచంద్రారెడ్డి వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం చిత్రకూట్ పట్టణానికి చెందిన ధనిరామ్ రాజ్‌పుత్ అలియాస్ దీపక్‌సింగ్ అదే పట్టణానికి చెందిన జ్యోతిసున్తో(25)ని ప్రేమించి పెద్దలను కాదని పెళ్లి చేసుకొని 6 నెలల కిందట బీబీనగర్ మండలం నెమురగొములకొచ్చారు. వచ్చిన వెంటనే స్థానిక ఇటుకల పరిశ్రమలో చేరారు. 20 రోజులు గడవక ముందే భార్యాభర్తలు తరచూ గొడవపడుతుండటంతో యజమాని వారిని పనిలో నుంచి తొలగించాడు. నెలన్నర కిందట అదే గ్రామ పరిధిలోని శ్రీలక్ష్మీ పేపర్ ప్లేట్ పరిశ్రలో ఇద్దరూ పనికెళ్లారు. అక్కడే పరిశ్రమ సమీపంలోని గదిలో నివాసముంటున్నారు. అక్టోబరు 18న దీపావళికి స్వగ్రామానికి వెళ్తామని పరిశ్రమ యజమానికి రెండు రోజుల ముందుగానే చెప్పారు. 17న రాత్రి దీపక్‌సింగ్ తోటి కార్మికుడితో కలిసి తాగి గదిలోకి వెళ్లాడు. దీంతో భార్య జ్యోతి అతనికి గొడవ జరిగింది. జ్యోతి దీపక్‌సింగ్‌ను అతడి తల్లిదండ్రులను ఉద్దేశించి తిట్టడంతో కోపోద్రేక్తుడైన దీపక్‌సింగ్ ఇంట్లో ఉన్న కర్రతో జ్యోతి తలపై కొట్టాడు. జ్యోతి అక్కడికక్కడే మృతిచెందడంతో జ్యోతి మృతదేహాన్ని ఎవరికీ కనిపించకుండా చేయాలని పరిశ్రమ సమీపంలోని బండచేను వాగు దగ్గరికి తీసుకెళ్లాడు. అలాగే నీటిలో వేస్తే తేలుతుందని అక్కడ పక్కనే ఉన్న ఓ రాతి కడికి తాడుతో గట్టిగా కట్టేసి మృతదేహాన్ని నీటిలో పడేసి మధ్యప్రదేశ్‌కు పారిపోయాడు.

ఇదిలా ఉండగా పది రోజుల తర్వాత అక్టోబరు 29న వాగులో మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామస్థులతో ఫిర్యాదుతో మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు పంచనామా చేసి మృతదేహం పూర్తిగా కుల్లిపోవడంతో అక్కడే పూడ్చిపెట్టి విచారణ చేపట్టారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో చరవాణి ఆధారంగా మధ్యప్రదేశ్‌కెళ్లి నిందితుడిని పట్టుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన కానిస్టేబుళ్లు మౌలానా, ప్రదీప్‌లను డీసీపీ రాంచంద్రారెడ్డి అభినందించారు. ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున క్యాష్ రివార్డు అందించారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసిన భువనగిరి గ్రామీణ సీఐ అర్జునయ్య, బీబీనగర్ ఎస్సై సురేష్‌కుమార్‌లను కూడా అభినందించారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, పోలీసులు కరుణాకర్, జానయ్య, శ్రీనివాస్, పూర్ణ, గిరి, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, వక్ఫ్ భూములను పరిరక్షించాలి: స్మితాసబర్వాల్

భువనగిరి : భూ దస్త్రాల శుద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ, వక్ఫ్‌భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్ కోరారు. రెవెన్యూ దస్త్రాల శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో భూ దస్త్రాల శుద్ధీకరణ ప్రాజెక్టు డైరెక్టర్ వాకటి కరుణ, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ, హరితహారం పర్యవేక్షకురాలు ప్రియాంక వర్గీస్, కలెక్టర్ అనితారామచంద్రన్‌తో కలిసి రెవెన్యూ యంత్రాంగంతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. దస్త్రాల శుద్ధీకరణలో ఈ భూములను పక్కాగా నిర్ధారించుకొని వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వక్ఫ్ అధికారి, మైనార్టీ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ భూముల వివరాలన్నింటినీ తహసీల్దార్లు పక్కాగా నమోదు చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని రెవెన్యూ చట్టాల ప్రకారమే రికార్డులను నమోదు చేయాలన్నారు. వ్యవసాయ భూమిని పరిరక్షించి రైతును బలోపేతం చేయడమే భూ ప్రక్షాళన లక్ష్యమన్నారు. జిల్లాస్థాయిలో రైతుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు అధికారాలున్నాయని చట్టంలో మార్పులు చేర్పుల విషయంలో ప్రభుత్వం దృష్టికి తేవాలన్నారు. జిల్లాలో అంతర్గత పోటీతత్వంతో అధికారులు పనిచేస్తూ లక్షసాధన దిశగా కృషి చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవి, రెవెన్యూ యంత్రాంగాన్ని ఆమె అభినందించారు. భూదస్త్రాల శుద్ధీకరణ ప్రాజెక్టు డైరెక్టర్ వాకాటి కరుణ మాట్లాడుతూ ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు రెవెన్యూ బృందాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కలెక్టర్ అనితారామచంద్రన్ మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.

ప్రతి సర్వే నెంబర్‌పై అధికారులు పూర్తి అవగాహనతో పట్టుసాధించాలని కోరారు. జేసీ రవి పవర్‌పాయింట్ ప్రాజెంటేషన్ ద్వారా జిల్లాలో జరుగుతున్న దస్త్రాల శుద్ధీకరణను రాష్ట్రస్థాయి అధికారులకు వివరించారు.

కార్యక్రమంలో శిక్షణలో ఉన్న సహాయ కలెక్టర్ డాక్టర్ ఆలె ప్రియాకం, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో వెంకట్రావు, ఆర్డీవోలు భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శివాజీ, తహసీల్దార్లు పాల్గొన్నారు.


# తెలంగాణ సాహిత్యంలో పాలమూరుదే అగ్రస్థానం



మహబూబ్‌నగర్ : తెలంగాణ సాహిత్యంలో పాలమూరు జిల్లా సాహిత్యానిదే అగ్రస్థానమని సాహితీవేత్త కపిలవాయి లింగమూర్తి పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కపిలవాయి లింగమూర్తి మాట్లాడుతూ సాహిత్యాభిరుచి కలిగిన ఉమ్మడి పాలమూరు జిల్లా సాహిత్య సంపదకు చిరునామా అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు సాహితీ ప్రముఖులను గుర్తు చేశారు. తెలంగాణలో మరుగున పడిన సాహిత్యం మరింత వెలుగులోకి రావాలని అన్నారు. నేటితరం విద్యార్థులు తెలంగాణ సాహిత్యాన్ని బాగా చదివి అవగాహన చేసుకోవాలని కోరారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా తెలంగాణ సాహిత్యాన్ని చదవడం వల్ల భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షలకు ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన పొద్దుటూరి ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా భావితరం కవులుగా, రయితలుగా రాణించాలని కోరారు. ఉన్నత లక్ష్యం ఎంచుకుని చదివితేనే చక్కని భవిష్యత్ ఉంటుందన్నారు. తెలంగాణ సాహిత్యంపై ప్రధాన వక్తగా పాల్గొన్న డా.భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యంలో అనేక ప్రక్రియలకు పాలమూరు జిల్లా పురుడు పోసిందన్నారు. నాటి గుణాఢ్యుడు నుంచి నేటి కపిలవాయి లింగమూర్తి తరందాక తెలంగాణ సాహిత్యం అనేక మంది కవులు, రచయితలు చరిత్రలో నిలిచేపోయే రచనలు చేశారని తెలిపారు. అనంతరం పలువురిని శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు జె.సత్యనారాయణరెడ్డి, రావూరి సూర్యనారాయణరావు, వనజ, పులి జమున, డా.గుంటి గోపి, రఘురాములుగౌడ్, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

## ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



కాగజ్‌నగర్ : దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.కోటితో నిర్మించిన అదనపు గదుల ప్రారంభం, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నరేళ్లలోనే మైనార్టీల విద్యాభివృద్ధి కోసం 206 గురుకులాలను ప్రారంభించి ఆంగ్ల మాధ్యమం మెరుగైన విద్యను అందిస్తున్నట్టు చెప్పారు. గిరిజన, దళితులు, వెనుకబడిన తరగతుల వారి కోసం 544 గురుకులను ప్రారంభించినట్టు చెప్పారు. వచ్చే ఏడాదిలోపు గురుకులాల భవనాలు, ఇతర సదుపాయాల కోసం రూ.12 వేల కోట్లను ఖర్చు చేసేందుకు ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. గురుకులాల్లో 12 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహించగా, త్వరలోనే భర్తీ ప్రక్రియను చేపడతామన్నారు. వచ్చే ఏడాది మరో ఎనిమిది వేల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. టీఆర్టీ ద్వారా 8792 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటన జారీ చేసినట్టు, పరిపాలన సౌలభ్యం, వెనుకబడిన జిల్లాలోని ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు ఎక్కువగా భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే 31 జిల్లాల వారీగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీని నిలిపివేసేందుకు కుట్రలు చేస్తున్నట్టు వివరించారు. ప్రస్తుతం కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పును అనుసరించి, నియామకాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. 2018-19లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోనప్ప చేపడుతున్న పనులను ఆయన ప్రశంసించారు. సమావేశంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎంపీ నగేష్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సీపీ.విద్యావతి, మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య, వైస్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్, కౌన్సిలర్లు, జిల్లా మోటారు వెహికల్ అధికారి శ్యాంనాయక్, పార్టీ ఇన్‌ఛార్జి విజయరెడ్డి, రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సివిల్ సర్వీసెస్‌ల క్షేత్ర శిక్షణ

## తిమ్మారావుపేటలో ఘన సత్కారం

ఏన్కూరు : తిమ్మారావుపేటలో మర్యాదలు బాగున్నాయి.. తొలిరోజు ఈ గ్రామంలో ఉండగలమా? అని సందేహించాం. కాని ఇక్కడి ప్రజల ఆదరణ, మంచితనం అన్నీ మా అందరికీ బాగా నచ్చాయి. అంటూ శిక్షణ సివిల్ సర్వీసెస్ బృందం అధికారులు చివరిరోజు తమ మనోభావాలు వెల్లబుచ్చారు. ఈ నెల 6న క్షేత్రస్థాయి శిక్షణలో భాగంగా ఐదుగురు అధికారులు తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చారు. ప్రతిరోజు వివిధ అంశాలతోపాటు ప్రభుత్వ పథకాల అమలు, విద్య, వైద్యం, స్వచ్ఛభారత్ వంటి వాటిపై అవగాహన పెంచుకున్నారు. గ్రామంలో శిక్షణ ముగించుకుని వెళ్తుండటంతో మండల అధికారులు, గ్రామస్థులు వారిని ఘనంగా సత్కరించారు. ఉదయాన్నే గిరిజన బంజారా మహిళల నృత్యాలతో బృందం సభ్యులను వూరేగింపుగా ప్రధాన కూడలిలోని రామాలయానికి తీసుకెళ్లారు. అక్కడ సామూహికంగా పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో బృందం సభ్యులను వివిధ శాఖల మండల అధికారులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సన్మానం చేశారు. బంజారా నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలతో కలిసి శిక్షణ మహిళా అధికారులు నృత్యం చేసి అలరించారు. ఈ సందర్భంగా సభలో ఐపీఎస్ అధికారులు అపూర్వారావు, అతుల్ వికాస్ కులకర్ణి, పంకజ్‌యాదవ్, అమిత్‌చౌహాన్, ప్రియాంక ఎస్.పాంట్‌లు ప్రసంగించారు. గ్రామంలో ఐదు రోజులపాటు తమను అతిథుల్లా కాకుండా సొంత పిల్లల్లా చూసుకున్నారని, సమయానికి చక్కటి భోజనం, మంచి వసతి కల్పించారన్నారు. తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ శిక్షణాధికారి అపూర్వరావు గ్రామస్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను, సలహాలను అందించారు. సాదారణంగా కలెక్టర్ స్థాయి అధికారులను కలవలేమంటూ గ్రామస్థులు ప్రస్తావించినప్పుడు స్పందించిన అపూర్వారావు అలాంటిది ఎక్కడా లేదని, కలెక్టర్‌ను ప్రతి సోమవారం ప్రజావాణిలో నేరుగా కలిసే అవకాశం ఉందన్నారు. పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చేవారు నిర్భయంగా వెళ్లొచ్చని, ఎలాంటి భయం లేకుండా సేవలు పొందవచ్చని తెలిపారు.

ఇళ్లు, అపార్ట్‌మెంట్, ఇళ్ల స్థలములు కొనాలన్నా, అమ్మాలన్నా, తనఖా, అన్ని రకముల లోన్ సదుపాయములు బ్యాంక్ ద్వారా సమకూర్చుటకు సంప్రదించగలరు.
79815 79817




## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా?

మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినదైనా ఇంచుమించు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.



## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

## పూలు సువాసనలకే కాదు... ఆరోగ్యాన్నీ ఇస్తాయి



పూలు కళ్లకు అందంగా కనిపిస్తాయి. పూలను చూస్తుంటే ఏదో తెలియని ఆనందం, ప్రశాంతత కలుగుతుంది. ఒక్కొక్క పూవుది ఒక్కో సువాసన. పూల రంగు, సువాసనల ప్రభావం మనిషి మీద ఉంటుంది. ఈ పూల రేకులతో, మొక్కలలోని హార్మోన్లు ఉంటాయి. ఇవి మనిషికి మేలు చేసేవి. అందుకే ఔషధాల తయారీలో పూలను వాడుతారు. గులాబీ పూలు మనిషి మూడ్‌ను మారుస్తాయి. ఎంతో విచారంలో ఉన్న వారికి గులాబీలు అందించినట్లయితే వారి మనసులో ఆనందం మొదలవుతుంది. గులాబీల నుండి తీసిన రసాయనాలు మానవ కాలేయం, పిత్తాశయాల పనితీరును మెరుగుపరుస్తాయి.

మేరీగోల్డ్ పూలు యాంటీసెప్టిక్‌గా పనిచేస్తాయి. గాయాలకు రాసే ఆయింట్‌మెంట్లలో ఈ పూలు ఉపయోగిస్తారు. చమేలీ పుష్పాలు పేగు పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తాయి. రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. కడుపునొప్పి, నోటిలో నంజు పొక్కు నుండి ఉపశమనం కలిగిస్తుంది. డాంజిలియన్ పూలు రక్తలేమి, కామెర్ల చికిత్సలో వాడుతున్నారు.

## సాధారణ శ్వాసకు ప్రాణాయామానికి తేడా ఏంటి..?

ప్రాణాయామానికి సాధారణ శ్వాసకు తేడాలున్నాయి. సాధారణ శ్వాసలో తక్కువ మోతాదులో ఆక్సిజన్ తీసుకుని, తక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదలడం జరుగుతుంది. అదే ప్రాణాయామం విషయానికి వస్తే ఎక్కువ మోతాదులో ఆక్సిజన్ పీల్చుకుని ఎక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదులుతాం. సాధారణ శ్వాసక్రియలో శ్వాస తీసుకోవడం వేగంగా జరుగుతుంది. నిమిషానికి పన్నెండు నుంచి పదిహేను వరకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి. అదే ప్రాణాయామంలో శ్వాసక్రియ నిదానంగా జరుగుతుంది. నిమిషానికి ఐదు నుంచి 8 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి.సాధారణ శ్వాసపై మనకు అదుపు ఉండదు. అది అప్రయత్నంగా జరిగిపోతూ ఉంటుంది. అయితే ప్రాణాయామంలో శ్వాస మీద ప్రత్యేక ధ్యాస ఉంటుంది. ప్రతి మార్పును గమనిస్తూ ఉంటాం. సాధారణ శ్వాస తీసుకునేందుకు ఎటువంటి నిబంధనలు ఉండవు. అదే ప్రాణాయామం చేయడానికి పూరక, కుంభక, రేచక, శూన్యక నియమాలను పాటించడం జరుగుతుంది. సాధారణ శ్వాసలో చింతలూ, చికాకులూ మనల్ని వదిలిపెట్టవు. అదే ప్రాణాయామం విషయానికి వచ్చేసరికి మనలో ఆందోళనలు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరక, మానసిక సమస్యలు క్రమంగా దూరమవుతాయి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్భూజా పండు'

- పావుకప్పు ఖర్భూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది.
- ఖర్భూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్టు తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది.
- ఖర్భూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

## స్మోకింగ్ వల్ల మగవారిలో బట్టతల



ఆధునిక జీవనశైలి, ఒత్తిడి, కాలుష్యం, మానసిక సమస్యలు.. ఇవన్నీ జుట్టు రాలిపోవటానికి దారి తీసేవే. పైగా సహజంగా జుట్టు రాలిపోయే వయసు కూడా ఒకప్పటికన్నా ఇప్పుడు గణనీయంగా తగ్గుతూ వస్తోంది. ఇది పురుషుల్లో 20ల్లోనే మొదలైతే. స్త్రీలల్లో 30ల్లోనే ఆరంభమవుతోంది. మహిళల్లో పాపిడి మధ్యలో ఖాళీ పెద్దగా అవుతుండటం.. పురుషుల్లో నుదురు విశాలం కావటం, కణతల దగ్గర వెలితిగా కనిపిస్తుంటే జుట్టు రాలటం ఎక్కువగా ఉన్నట్టు భావించొచ్చు.

రోజుకి 100 వెంట్రుకల రాలటం సాధారణమే కానీ.. అంతకు మించి కొన్ని నెలల పాటు రాలుతున్నట్టు అనుమానం వస్తే నిపుణులను సంప్రదించాల్సిందే. ముఖ్యంగా మహిళల్లో కన్నా పురుషుల్లో వెంట్రుకలు ఎక్కువ సంఖ్యలో రాలిపోతుంటాయి. ముఖ్యంగా పురుషుల్లో జుట్టు రాలడానికి, బట్టతల ఏర్పడటానికి స్మోకింగ్ కూడా ఒక ముఖ్యమైన కారణం. స్మోకింగ్ వల్ల, క్యాన్సర్, హార్ట్ డిసీజ్, చెస్ట్ డిసీజ్, స్ట్రోక్ వంటి సమస్యలు మాత్రమే వస్తాయనుకుంటారు. కానీ స్మోకింగ్ వల్ల మరో పెద్ద ప్రమాదం జుట్టు రాలడం. రీసెంట్ గా జరిపిన పరిశోధనల్లో ప్రకారం స్మోక్ చేసే వారిలో చిన్న వయస్సులోనే బట్టతలకు కారణమవుతుంది. కొంత మందికి హెరిడిటి వల్ల బట్టతల వస్తుంది. సిగరెట్ తాగడం వల్ల వాటిలో ఉండే నికోటిన్ కంటెంట్ హెయిర్ ఫాలీ సెల్స్ మీద దుష్ప్రభావం చూపుతుంది. దాంతో జుట్టు మొదళ్ళు బలహీనంగా మారి, జుట్టు రాలడం ప్రారంభమవుతుంది. అంతే కాదు జుట్టు సహజ రంగును కోల్పోతుంది. యవ్వనంలో జుట్టు నెరవడం ప్రారంభవుతుంది. కాబట్టి పురుషులు త్వరగా జాగ్రత్త పడటం మంచిది.

## అందమే ఆరోగ్యం



ఆనందంగా ఉన్న వారు. ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ శక్తి వంతంగా ఉంటారు. సమాజంలో అందరితో కలిసిమెలసి ఉంటారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా సంతోషంగా ఉండేవారు సమస్యలను సమర్థతతో ఎదుర్కుంటారు. మనం ఎప్పుడూ సంతోషంగా జీవించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి.వాటిని పాటించి నట్లైతే ఆరోగ్యాన్ని పెంపొందించుకుని ఆరోగ్యంగా జీవించవచ్చు

జీవితంలో ఆనందకరమైన సంఘటనలు జరిగినా అలాంటి సందర్భాల్లో పాలుపంచుకున్నా ఎంతో హాయిగా ఉన్నట్టు మనసు ఉరకలు వేస్తున్న ట్టు ఉంటుంది. తక్కువ ఆనందంగా ఉండే వారికంటే ఎక్కువ సంతోషంగా ఉన్నవారే ఆరోగ్యంగా ఉంటారు.జీవితాన్ని హాయిగా ఆనందంగా అనుభవించగలరు. సంతోషంగా ఉండడం వల్ల వారి యొక్క లక్ష్యాలను మరింత శక్తి సామర్థ్యంతో సాధించుకోగలరు. లక్ష్యసాధనలకు చక్కటి మార్గాలను అనుసరిస్తారు.ఆనందమే ఆరోగ్యానికి మారుపేరు అని నిపుణులు తెలుపుతున్నారు.

మీరు ఇతరుల కంటే ఐదు సంవత్సరాల నుండి తొమ్మిది సంవత్సరాలు ఎక్కువగా బతుకుతారు. ఎందుకంటే వీరు అంత ఆరోగ్యంగా ఉంటారు. త్వరగా జబ్బుపడే అవకాశం ఉండదు. రోగనిరోధకశక్తి వ్యవస్థలు ఆరోగ్యంగా ఉంటాయి.ఎటువంటి ఇన్‌ఫెక్షన్‌కైనా తట్టుకునే శక్తి సొంతం చేసుకుంటారు.ఎప్పుడూ అన్ని వేళలా సంతోషంగా ఉండేవారి శరీరంలో ఎండార్ఫిన్స్ బాగా విడుదలై సంతోషాన్ని ఉద్దీపనం చేస్తాయి. దాని ద్వారా ఆరోగ్యం వృద్ధి చెందుతుంది.సంతోషంగా ఉంటే ఎండార్ఫిన్ అధికంగా విడుదలై ఉత్తేజవంతమైన జీవితాన్ని గడపగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

ఆనందంగా ఉండడం వలన ఒత్తిడి తగ్గుతుంది, ఆరోగ్యం అధికమవుతుంది. ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెరుగుతాయి. మార్పును త్వరగా స్వీకరిస్తారు. అలసట తగ్గుతుంది. క్లిష్ట సమయాలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.ప్రేరణ శక్తి అధికమౌవుతుంది. గాఢ నిద్ర పడుతుంది.

సంతోషానికై. అధిక సంతోషం మెరుగైన ఆరోగ్యం కోసం ఎండార్ఫిన్స్ విడుదలను పెంచడం, నియంత్రించడానికి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. జీవితంలో మనకు ఆనందాన్ని, హాస్యాన్ని కలిగించి హాయిగా నవ్వించి ఉత్తేజపరచగల కొన్ని అంశాలను మనం ఎంచుకోవాలి.మీకు ఇష్టమైన జాబితా ఒకటి రాసుకోండి . అది స్నేహితులతో కలిసి పార్కులకు వెళ్ళాలని దేవాలయాలకు వెళ్ళాలని సినిమాలకు వెళ్ళాలని లేదా ఇంట్లో కూర్చుని స్నేహితుల తో ఆటలాడుకోవాలని, చిన్నప్పుడు జరిగిన చిలిపిపనులు అప్పటి జ్ఞాపకాలను. నెమరు వేసుకుంటూ కబు ర్లు చెప్పుకోవాలని, వారితో కలిసి భోజనం చేస్తూ గడపాలని. ఇలా పలురకాలుగా అనుకుంటారు.ఇలా ఎవరికి ఇష్టమె%న వాటిని వారు ఎంచుకోవచ్చు.

ప్రదేశాల జాబితా... మీరు ముందుగా ఒక పేపరు తీసుకుని మీరు చూడాలనుకున్న స్థలాలు ప్రదేశాలు పర్వతాలు ఎమైనా కావచ్చు. వాటిని ఒక జాబితాగా ఏర్పాటు చేసుకోండి. మీకు సంతోషాన్ని కలిగించే స్థలా లు, మీరు చూడాలనుకున్నవి, చూసినవి, ఇంతవరకూ చూడనివి గుర్తించాలి.

మీరు చూడాలనుకున్నవి నగరం లేదా సము ద్రం, నది, సరస్సు, పుణ్యక్షేత్రాలు, లేదా ప్రసిద్ధిచెందిన కార్యాలయాలు విశ్రాంతి కార్యాలయాలు, మీరు చిన్నప్పు డు పెరిగిన ప్రదేశం, మీకు ఎంతో ఇష్టమైన పంటపొలా లు ఇలా మీకు మరేవైనా గానీ సంతోషాన్ని కలిగించేవి కావాలి.

మధుర జ్ఞాపకాలు...మరిచిపోలేని మీ మధురమైన అనుభవాలు, స్కూల్లో చదువుతున్నరోజుల్లో మీరు చేసిన అల్లరిపనులు తోటి స్నేహితులతో కలిసి క్లాస్‌కి వెళ్లకుండా మామిడ తోటకు వెళ్ళి తోటమాలికి తెలియకుండా కాయలు కోయడం, ఆ తోటలో ఆటలాడుకోవడం, డిగ్రీ పూర్తిచేసిన కాలేజీ రోజుల్లో స్నేహితులతో కలిసి సినిమాల కు వెళ్ళడం, ప్రేమలో పడడం, మీ స్నేహితులు గానీ మీకు ఇష్ట మైన టీచర్‌గానీ మీ తల్లిదండ్రు లుగానీ మీ కోసం ఏవైనా బహుమతు లు కొనిచ్చినప్పుడు మీకు ఆనందం కలిగిన అనుభవాన్ని...ఇలా గుర్తుకుతెచ్చుకొని సరదాగా మాట్లాడుకోవచ్చు. ఇష్టమైన వారు ఇచ్చిన బహుమతులను వారికి గుర్తుగా వాటిని జా గ్రత్తగా దాచుకోవడం అవి చూసినప్పుడు ఆనందాన్ని సైతం పొందవచ్చు.

నచ్చిన పనులు... మీకు నచ్చిన చెట్లు, పుష్పం వాటినుంచి వచ్చే సువాసన సుగంధ ద్రవ్య పరిమళం, వర్షం పడుతున్నప్పుడు వచ్చే వాసన, పండ్లరుచి చాక్లెట్ రుచి, లేదా వైన్, సూర్యాస్తమయం రంగు, నీలి ఆకాశంలో ఎగురుతున్న పక్షులు, అప్పుడే విరబూసిన పండు వెన్నెలలో కూర్చోవడం, సాయంత్రం వేళ చల్లగా వీచే గాలిలో పచ్చని చెట్ల మధ్య ఉయ్యాల ఊగడం, మంచి దుస్తుల రంగులు ఇలా ఏవైనా కావచ్చు. పక్షుల కిలకిలారావాలు, మనం పెంచుకున్న చిలకమ్మ పలుకులు, మీ ఇంట్లో మీతో ఉండే పెంపుడు జం తువులు, మీ చుట్టూ తిరుగుతూ మీపట్ల ఎంతో ప్రేమతో ఉన్న నేస్తాలు, సముద్ర ఘోష, లేదా ఇష్టమైన రాక్ సంగీతం, సంప్రదాయ సంగీతం ఏదైనా కావచ్చు. మీ మనసుకు సంతోషాన్ని, హాయిని గొలిపే అనుభూతిఅంశాల జాబితాను మీరు సిద్ధం చేసుకోండి.

మీకు కావల్సిన ఎండార్ఫిన్స్, ఆనం దం కలిగించే హార్మోన్లు వీటివల్ల విడుదలవుతాయి.ఇంకా మీకు ఆనందాన్ని కలిగించే అంశాలు ఉన్నా కూడా చేర్చుకోవచ్చు. ప్రతి రోజూ మీరు నిర్వహించదగిన కార్యక్రమాలు, మీ ఇంట్లో లేదా ఎక్కడె%నా మీకు నచ్చిన బొమ్మలు,మీకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మీ పెదాలపై చిరునవ్వు చిందించి, హృదయం పులకింపచేసే సంఘటనలు, మీకు నచ్చిన సంగీతం వినాలన్న పాటలు పాడలంటే వెంటనే పాడేయండి... కథలు, కవిత్వాలు, పుస్తకాలు చదవాలంటే చదవండి. వాటిని ఎట్టి పరిస్థితిలో ఆపకండి. ఎందుకంటే మీకు నచ్చిన, ఇష్టమైన కార్యక్రమాలు ఏవి చేసినా మీలో ఎండార్ఫిన్స్ విడుదలై అవి సంతో షాన్ని ఆధికం చేస్తాయి.

ఇలా ఆచరించండి...అప్పుడప్పుడూ చేయదగిన, చేయాలనుకునే జాబితాలో వాటిని అచరించడానికి అవకాశం కల్పించుకోవాలి. సెలవు రోజులలో పిల్లలతో కలిసి ఎక్కడికైనా వెళ్ళడం. నచ్చిన ప్రదేశాలు పర్వతాలు ఎక్కడం, సంస్కృతిక కార్యక్రమాలు చూడండి. దూరంగా ఉన్న స్నేహితులను కలవడం.వారానికి ఒకసారి బయట కి వెళ్ళి మీకు ఇష్టమైన వాటిని తినడం మీ ఇంట్లో వాళ్ళకు తీసుకొచ్చి ఇవ్వడం, మొక్కలు పెంచడం, అలా ఆరుబయట తిరగడంలాంటివి చేయాలి.ఏమీ చేయకపోవడం కన్నా అప్పుడప్పుడు ఆచరించడం మంచిదే కదా! మనకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళినప్పుడు అక్కడి నుండి కొన్ని వస్తువులను తీసుకొస్తూంటాం కదా! వాటిని మీరు ఇళ్ళల్లో దాచుకోవడం లేదా అలంకరిం చుకోవడం చేస్తుంటాము.

రంగు, రుచి, వాసన దృశ్యం, స్పర్శ లాంటి అంతర్భాగాల అమరిక నేరుగా ఎండార్ఫిన్స్ విడుదలను నియంత్రించే మెదడులోని కేంద్రాన్ని తాకుతాయి. అంటే రంగులు సైతం ప్రభావం చూపుతాయి.

## బొప్పాయితో బోలెడు లాభాలు..!

బొప్పాయి' పండు ఏడాది పొడవునా మనకు విరివిగా లభిస్తుంది. దీన్ని వివిధ రకాల ఔషధాల తయారీలోనూ ఎక్కువగా వాడుతున్నారు. ఉష్ణమండల ప్రదేశాల్లో ఎక్కువగా పండే బొప్పాయి ఆకులు, విత్తనాలు, పాలు మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలను కలిగిస్తాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చర్మ సంరక్షణకు బొప్పాయి బాగా పనిచేస్తుంది. దీన్ని ముఖానికి ఫేస్‌ప్యాక్‌గా వేసి వాడుకోవచ్చు. ముఖంపై ఏర్పడిన మచ్చలకు, మొటిమలకే కాక, వివిధ చర్మ వ్యాధులకు కూడా ఉపయోగించవచ్చు. చర్మంలో ఏర్పడే మృత కణాలను, మృత చర్మాన్ని పోగొడుతుంది. చర్మం మరింత ప్రకాశించేందుకు బొప్పాయి తోడ్పడుతుంది. వయస్సు మీద పడిన వారిలోనూ ఇది తన ప్రభావాన్ని చూపిస్తుంది. వారి సౌందర్యాన్ని పెంచుతుంది.


2. శరీరంలోని, రక్తకణాలలోని కొవ్వును తీసివేయడంతోపాటు గుండెపోటు రానీయకుండా చూస్తుంది. శరీరంలో హాని కలిగించే టాక్సిన్లను బొప్పాయి తొలగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు చక్కని ఔషధంగా పనిచేస్తుంది. రోజూ బొప్పాయిని మన ఆహారంలో భాగంగా చేసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవు. మలబద్ధకానికి బొప్పాయి మంచి మందు.

3. విటమిన్ ఎ, సిలు బొప్పాయిలో ఉంటాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు బొప్పాయిలో ఉన్నాయి. జ్వరం, జలుబు, ఫ్లూతో బాధపడే వారు దీన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. రోజూ బొప్పాయి తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

4. మహిళల్లో తలెత్తే రుతు సంబంధ సమస్యలను తొలగిస్తుంది. కాలేయ సమస్యలను నివారిస్తుంది. కాలేయంలో ఉండే క్యాన్సర్ కారక క్రిములను నాశనం చేస్తుంది.

5. అధిక బరువు ఉన్నవారు నిత్యం బొప్పాయిని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ఇందులో ఉన్న పోషకాలు తక్కువ క్యాలరీలను అందజేస్తాయి. సన్నగా మారాలనే వారికి బొప్పాయి మంచి అవకాశాన్ని కల్పిస్తుంది.

6. చుండ్రు సమస్యతో బాధపడేవారు బొప్పాయి గుజ్జులో నాలుగు చుక్కల నిమ్మరసం, వెనిగర్ కలిపి తలకు పట్టించి గంటయ్యాక తలస్నానం చేస్తే సమస్యకు తగిన పరిష్కారం లభిస్తుంది.



7. పచ్చి బొప్పాయిని మెత్తని ముద్దగా చేసి దాని నుంచి రసం తీసి కొబ్బరి నూనెలో కలపాలి. ఆ నూనెను తలస్నానానికి ముందు రోజు రాస్తే ఫలితం ఉంటుంది.

8. బొప్పాయి, అరటి గుజ్జును సమపాళ్లలో తీసుకుని మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. ఈ మిశ్రమంలో నాలుగు చుక్కల వెనిగర్, కొంత నీరు కలిపి ముఖానికి మర్దనా చేసుకుని కడిగేస్తే చర్మం శుభ్రపడుతుంది. ఇది చక్కని క్లీన్సర్‌గా పనిచేస్తుంది.

9. చర్మం గరుకుగా ఉంటే బొప్పాయి గుజ్జును రాసి కొంత సేపటి తరువాత నీటితో కడిపి మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల చర్మం మృదుత్వాన్ని పొందుతుంది.

# చిత్రభాను

## సోషల్‌మీడియా నేపథ్యంలో..



బాబీసింహా, ప్రసన్న, అమలాపాల్ ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం తిరుట్టు పాయలే-2 తెలుగులో దొంగోడొచ్చాడు పేరుతో అనువాదమవుతున్నది. సుశి గణేశన్ దర్శకుడు. కల్పతి.ఎస్.అఘోరన్, ఎస్.గణేష్, ఎస్.సురేష్ నిర్మాతలు. ఈ నెల 30న తమిళంలో, డిసెంబర్ రెండోవారంలో తెలుగులో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ సోషల్‌మీడియా నేపథ్యంలో నడిచే కథాంశమిది. సామాజిక మాధ్యమాల వల్ల ఎంత ప్రయోజనం వుందో అదే స్థాయిలో నష్టాలు కూడా జరుగుతున్నాయి.

కొందరు సోషల్‌మీడియాను తమ స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం సమాజానికి చక్కటి సందేశాన్నందించే చిత్రమవుతుంది అన్నారు. అమలాపాల్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత ఛాలెంజింగ్ పాత్ర చేశాను. నా పాత్ర చిత్రణలో భిన్న పార్శ్వాలుంటాయి. కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలిచిపోతుందనే నమ్మకం వుంది. సుదీర్ఘ విరామం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకురావడం ఆనందంగా వుంది. ప్రతి ఒక్కరిని అలరించే చిత్రమిది అన్నారు. బాబీసింహా మాట్లాడుతూ సుశీగణేశన్ ప్రతి సన్నివేశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాడు. యూనివర్సల్ పాయింట్‌తో తెరకెక్కిన చిత్రమిది అన్నారు. కథానుగుణంగా మంచి పాటలు కుదిరాయని సంగీత దర్శకుడు విద్యాసాగర్ తెలిపారు. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చే చిత్రమిదని నిర్మాతలు పేర్కొన్నారు.

## మూలాలను మరిచిపోకూడదు

### వివి వినాయక్



ప్రస్తుతం ఏ రంగంలో చూసినా టాలెంట్ ఉన్న వ్యక్తులకు అవకాశం లేకపోవడం, డమ్మీ వ్యక్తులు టాలెంట్ ఉన్నవారుగా కొనసాగుతుండటం అనేది కామన్ అయిపోయింది. ఇక సినీ రంగంలో అయితే దీనికి ఓ లిమిట్ అంటూ లేదు. స్టోరీ ఒకరిదైతే మరొకరు పేరు వేసుకోవడం, పాట ఒకరు రాస్తే రాసింది వేరొకరు అంటూ ఆ క్రెడిట్ కొట్టేయడం వంటివి తాజాగా వెలుగులోకి వస్తున్న విషయం తెలిసిందే. ఇటువంటివి మగధీర, 'శ్రీమంతుడు', 'నేనే రాజు నేనే మంత్రి' వంటి సినిమాలకు కూడా వినిపించాయి.

కథ ఎంత బాగా ఉన్నా కొత్తవాడని పక్కన పెట్టేయడం లేదంటే, అదే కథతో వేరే వారి దర్శకత్వంలో చిత్రాలు చేయడం వంటివి టాలీవుడ్ అనే కాదు ప్రతి వుడ్‌లో కూడా ఉంది. ఇలాంటి విషయాల గురించి తాజాగా స్టార్ దర్శకుడు వినాయక్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు.

ఏ ఇండస్ట్రీకైనా ఎవరైనా వచ్చారు అంటే గుర్తింపు, పేరు కోసమే. అవి వస్తే డబ్బు అదంతట అదే వస్తుంది. ముందు ఇండస్ట్రీలో మంచి పేరు రావాలి. అందుకే అందరూ మొదట పేరు కోసం తాపత్రయపడుతూ, దాని మీదనే ఫోకస్ పెడతారు. ఈ క్రియేటివ్ ఫీల్డ్‌లో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. టాలెంట్ ఉన్న ప్రతి వ్యక్తికి గుర్తింపు రావాలి. పని చేసిన సినిమాకి క్రెడిట్ పొందని వారు నా వద్ద ఆ విషయం ప్రస్తావిస్తే ఎంతో బాధగా ఉంటుంది. పని చేయించుకుని క్రెడిట్ ఇవ్వకపోవడం తప్పు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే, పనిచేసిన వారికి గుర్తింపు దక్కనివ్వకపోతే అది చాలా అన్యాయం. అది ఏ ఫీల్డ్ అయినా సరే. మూలాలను మరిచిపోకూడదు.. అని వినాయక్ తెలిపారు.

## అందుకే ఆయనకి ఓకే చెప్పా : నమిత



ప్రముఖ నటి నమిత త్వరలో పెళ్లిపీటలెక్కబోతున్నారు. నవంబర్ 24న తన ప్రియుడు వీరేంద్ర చౌదరితో తిరుపతిలో వివాహం చేసుకోనున్నారు. ఈ సందర్భంగా నమిత తొలిసారి తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

వీర్ నా బెస్ట్ ఫ్రెండ్. అతను నిర్మాత, మంచి నటుడు కూడా. మాది పెద్దలు నిశ్చయించిన ప్రేమ వివాహం. మా ఇద్దరికీ కామన్ ఫ్రెండ్ అయిన శశిధర్ బాబు 2016లో నాకు వీర్‌ని పరిచయం చేశారు. అలా ఇద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది.

2017 సెప్టెంబర్ 6న బీచ్‌లో క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేసి వీర్ నాకు ప్రపోజ్ చేశారు. నేనసలు అలాంటి సర్‌ప్రైజ్‌ని వూహించలేదు. మా ఇద్దరి అభిరుచులు, అభిప్రాయాలు ఒకటే. దాంతో వెంటనే వీర్‌కి ఓకే చెప్పేశాను. గత మూడు నెలల్లో నేను వీర్‌ని చాలా అర్థం చేసుకున్నాను.

వీర్‌ని చూశాక మగవారి పట్ల పోయిన నమ్మకం మళ్లీ కలిగింది. మీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాను. ధన్యవాదాలు అని చెప్పుకొచ్చారు నమిత.


## అంధవిద్యార్థులకు అరకోటి విరాళం



హీరోలు చాలామందే ఉంటారు.. కానీ రియల్ హీరోలు అరుదుగా కనిపిస్తుంటారు. ఆపదలో ఉన్నారు అంటే ఆదుకోవడం తన బాధ్యతగా భావించి రీల్ హీరో మాత్రమే కాదు.. రియల్ హీరో అని నిరూపించుకున్నాడు తమిళ హీరో విజయ్ సేతుపతి. దక్షణాదిలో ఉన్న ఇండస్ట్రీల్లో కోలీవుడ్ హీరోలు మిగిలిన ఇండస్ట్రీలతో పోల్చుకుంటే సామాజిక అంశాలపై యాక్టివ్‌గా ఉంటారు. ఇటీవల తమిళనాడులో సంభవించిన వరుస పరిణామాలపై తమవంతుగా వాయిస్ వినిపించిన తమిళ హీరోలు జల్లికట్టు సమయంలో ప్రజలతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడెక్కి మేం ఉన్నాం అంటూ ముందుకు వచ్చారు. ఇటీవల వరదల సమయంలోనూ తమ వంతు సాయాన్ని అందిస్తూనే ఉన్నారు. తాజాగా కోలీవుడ్‌లో వరుస సినిమాలతో పాపులర్ హీరోగా మారిని విజయ్ సేతుపతి రూ. 50 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించి ఉదారతను చాటుకున్నాడు.

అనిల్ సేమియా ప్రొడక్ట్స్‌కు ప్రచార కర్తగా ఉన్న విజయ్ సేతుపతి ఆ కంపెనీతో రూ.50 లక్షల డీల్ కుదుర్చుకున్నాడు. ఇటీవల ఆ కంపెనీ కొత్త ప్రొడక్ట్స్ మార్కెట్‌లోకి విడుదల కావడంతో లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ సేతుపతి.. అనిల్ సేమియా సంస్థనుండి తాను పొందిన అరకోటిని తమిళనాడులోని అలియలూర్ జిల్లాలో ఉన్న అంధుల పాఠశాల విద్య-మౌళిక వసతుల కల్పన కోసం వినియోగించాల్సిందిగా కోరుతూ విరాళంగా ప్రకటించారు. ఈ జిల్లాలో 10 అంధుల పాఠశాలలు ఉండగా.. 11 బధిర పాఠశాలలు ఉన్నాయి. వీటిన్నింటికీ కలిపి అరకోటిని విరాళంగా ప్రకటించిన మిగిలిన హీరోలకు ఆదర్శంగా నిలిచాడు విజయ్ సేతుపతి. కాగా ఈయన తెలుగులో మెగాస్టార్ చిరంజీవి 151 చిత్రం సైరాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నాడు.

## పొలిటికల్ ఎంట్రీపై ప్రకాశ్ రాజ్ స్పందన




విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా వాళ్లు రాజకీయాల్లో వస్తే గనుక దేశం నాశనమవుతుందని ఆయన పేర్కొన్నారు. అందుకే తాను వాటికి దూరంగా ఉండాలనుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు.

సినీ నటులు రాజకీయాల్లో ప్రవేశించడం, రాజకీయ పార్టీలు పెట్టడాన్ని సమర్థించనంటూ బెంగళూరులో ఆదివారం ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి నటుడికి కుల, మతాలకు, వర్గాలకు అతీతంగా అభిమానులు ఉంటారు. రాజకీయాలు అనేవి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కొన్ని వర్గాల అభిమానులను దూరం చేస్తాయి. అభిమానుల పట్ల నటులు బాధ్యతతో ప్రవర్తించాలంటే అలాంటి వాటికి దూరంగా ఉండటమే మంచిది అని ప్రకాష్ రాజ్ స్పష్టం చేశారు. ఇక నటులు రాజకీయాల్లోకి రావటాన్ని ప్రకృతి విపత్తుతో పోల్చిన ఆయన.. థియేటర్లలో జాతీయ గీతం వచ్చే సమయంలో లేచి పౌరులు దేశభక్తిని నిరూపించుకోవాలా.. అని అభిప్రాయపడ్డారు.

గతంలో పెద్ద నోట్ల రద్దు, హిందూ అతివాదం, ప్రధాని మోదీ తనకంటే మంచి నటుడు అంటూ వ్యాఖ్యానించిన ప్రకాష్ రాజ్.. తర్వాత కమల్ కు మద్దతు ఇవ్వటం, పలు రాజకీయ అంశాలపై స్పందించటం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రకాశ్ రాజ్ కూడా రాజకీయాల్లోకి రావటం ఖాయమని అంత అనుకున్నారు. ఆ అంచనాలకు ఫుల్ స్టాప్ పెడుతూ తాను రాజకీయాలకు దూరమని ప్రకాశ్ రాజ్ ఓ స్పష్టత ఇచ్చేశారు.

## 'లక్ష్మీస్ వీరగ్రంథం' షూటింగ్ ప్రారంభం





విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవిత కథ ఆధారంగా రూపొందుతోన్న సినిమా 'లక్ష్మీస్ వీరగ్రంథం'. 'ఆదర్శ గ ృహిణి' అనేది ట్యాగ్ లైన్. సీనియర్ దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఆదివారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద పూజా కార్యక్రమాలు జరిపి తొలి క్లాప్ కొడదామని చిత్ర యూనిట్ భావించింది. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. షూటింగ్‌కు ఇక్కడ అనుమతి లేదని చిత్రీకరణకు పోలీసులు నిరాకరించారు. దీంతో సినిమా పోస్టర్ ఎదుట దర్శకుడు జగదీశ్వర్‌రెడ్డి క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించారు. ఆదివారం ఉదయం నిర్మాతలు, చిత్ర యూనిట్ సభ్యులతో ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జగదీశ్వర్‌రెడ్డి..

ఎన్టీఆర్ సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ ఆత్మ ఆదేశం మేరకే 'లక్ష్మీస్ వీరగ్రంథం' సినిమా తెరకెక్కిస్తున్నట్లు జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ జీవితంలో మధ్యభాగానికి సంబంధించిన సన్నివేశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతిపై జగదీశ్వర్‌రెడ్డి మండిపడ్డారు.

'రామ్‌గోపాల్ వర్మ తీసే చిత్రాన్ని స్వాగతిస్తున్న లక్ష్మీపార్వతి.. మా సినిమాను ఎందుకు అడ్డుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆమె బెదిరింపుల వల్ల చిత్రీకరణకు రావడానికి నటీనటులు వెనకడుగు వేస్తున్నారు. సినిమాలో ఆమెను ఆదర్శ గ ృహిణిగా చూపించబోతున్నాం. షూటింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే 'ఎన్టీఆర్ ఆత్మశాంతి యాత్ర' పేరుతో లక్ష్మీపార్వతి స ృష్టిస్తున్న అడ్డంకులను ప్రజలకు వివరిస్తాం' అని జగదీశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

జయం మూవీస్ సమర్పణలో నాగహ ృషీ ఫిలింస్ ఈ సినిమాను నిర్మిస్తోంది. జి.విజయ్‌కుమార్ గౌడ్, సిరిపురపు విజయభాస్కర్ రెడ్డి నిర్మాతలు. ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు. జనవరిలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ జీవిత కథ ఆధారంగా ఇప్పటికే రామ్‌గోపాల్ వర్మ 'లక్ష్మీస్ ఎన్టీఆర్'..

ఎన్టీఆర్ తనయుడు బాలకృష్ణ దర్శకుడు తేజ కాంబినేషన్లో మరో ఎన్టీఆర్ బయోపిక్ (టైటిల్ ఖరారు కాలేదు) తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే.



## గర్వంగా చెప్పుకునే సమయమిది

### విమర్శకులకు ధోనీ దీటైన జవాబు



దుబాయ్: తనపై మాజీ క్రికెటర్లు చేస్తున్న విమర్శలను టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ తిప్పికొట్టారు. జీవితంలో ప్రతి ఒక్కరికీ సొంత ఆలోచనలు ఉంటాయని పేర్కొన్నారు. మహీ టీ20 భవిష్యత్తు గురించి మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్ విమర్శలు చేశాడు. టీ20లను ధోనీ కుర్రాళ్లకు వదిలేయాలని, లేదంటే ఆడే విధానం మార్చుకోవాలని వీవీఎస్ లక్ష్మణ్ సూచించిన సంగతి తెలిసిందే. దుబాయ్‌లో సొంత క్రికెట్ అకాడమీ ప్రారంభించిన సందర్భంగా ధోనీ విమర్శకులకు సమాధానం చెప్పారు.

**గౌరవించాలి**

జీవితంలో ప్రతి ఒక్కరికీ సొంత అభిప్రాయాలు ఉంటాయి. వాటిని అందరూ గౌరవించాలి అని అగార్కర్ వ్యాఖ్యలపై ధోనీ స్పందించారు. వన్డే, టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టుకు సారథిగా ఉన్న ధోనీ ఈ మధ్య కాలంలో అనుకున్నంత వేగంగా బ్యాటింగ్ చేయడం లేదు.అప్పట్లో వెస్టిండీస్‌పై తాజాగా న్యూజిలాండ్ టీ20లో బ్యాటింగ్‌లో తడబడ్డాడు. విమర్శలు ఎన్ని వచ్చినా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కొనసాగుతున్నారు.

**ప్రక్రియనే నమ్ముతా**

భారత క్రికెట్ జట్టులో భాగమవ్వడమే అతి పెద్ద ప్రేరణ. కష్టపడి జట్టులోకి వచ్చిన క్రికెటర్లను మనం చూశాం. అభిరుచి వల్లే ఇది సాధ్యమవుతుంది. శిక్షకులు సైతం దీన్ని గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దేశం తరఫున ఆడలేరు. నేనెప్పుడూ ఫలితం కన్నా ప్రక్రియనే నమ్ముతా. ఫలితాల గురించి ఆలోచించను. చేయాల్సింది ఐదు పరుగులా, పది పరుగులా, 15 పరుగులా అని కాకుండా ఏం చేస్తే బాగుంటుందో అదే చేస్తా. ఫలితం నాకు అనుకూలంగా రాకపోతే ఏం జరుగుతుందో అనే ఒత్తిడికి గురవ్వను అని ధోనీ అన్నాడు.

## క్రీడాస్ఫూర్తిని చాటిన

# వైజాగ్ నేవీ మారథాన్





విశాఖపట్నం : విశాఖ సాగర తీరంలో ఆదివారం ఉదయం వైజాగ్ నేవీ మారథాన్ పోటీలు రసవత్తరంగా సాగాయి. విశాఖ రామకృష్ణ బీచ్ వద్ద తెల్లవారుజామున నాలుగు గంటలకు నావికాదళం ఆధ్వర్యంలో మారథాన్ పోటీలు నిర్వహించారు. 42 కి.మీల పూర్తి మారథాన్, 21 కి.మీల హాఫ్ మారథాన్‌లతో పాటు 10 కి.మీలు, 5కి.మీల పరుగు పందేలు నిర్వహించారు. భారతదేశంతో పాటు కెన్యా, ఇథియోపియా దేశాలకు చెందిన పలుగురు అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. పూర్తి మారథాన్‌లో తమిళనాడుకు చెందిన జగదీశన్ ముందుస్వామి మొదటి బహుమతి సాధించగా, మహిళా విభాగంలో కెన్యాకు చెందిన నమోమి మొదటి బహుమతి అందుకున్నారు. వీరివురు మొదటి బహుమతిగా చెరో రూ.లక్ష చొప్పున గెలుపొందారు. ఈ పోటీల్లోని ఇతర విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు.

## ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా..

### కుల్దీప్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: టీమిండియా లెఫ్టార్మ్ చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న కుల్దీప్ మాట్లాడుతూ 13 ఏళ్ల వయసులో తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించాడు. ఉత్తరప్రదేశ్ అండర్-15 జట్టులో చోటు కోసం ఎంతో కష్టపడినా తనను ఎంపిక చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, ఆత్మహత్య కూడా చేసుకుందామనుకున్నానని పేర్కొన్నారు. అంతేకాదు.. ఇక జన్మలో క్రికెట్ జోలికి వెళ్లకూడదని కూడా అనుకున్నానని వివరించాడు. తండ్రి ఒత్తిడి వల్లే క్రికెటర్‌గా మారానని చెప్పిన కుల్దీప్ తాను తొలుత పేస్ బౌలర్‌గా ఎదగాలని అనుకున్నానని చెప్పాడు. అయితే కోచ్ సూచన మేరకు స్పిన్‌ను ఎంచుకున్నట్టు తెలిపాడు.

ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ బౌలర్ షేన్‌వార్న్ అన్నా, పాక్ పేస్ వసీమ్ అక్రమ్ అన్నా తనకెంతో ఇష్టమని కుల్దీప్ పేర్కొన్నాడు. తాను వార్న్ బౌలింగ్ ఫుటేజీని చూసి మెళకువలు నేర్చుకున్నట్టు తెలిపాడు. జట్టులో కెప్టెన్ కోహ్లి, ధోనీల నుంచి తనకెంతో మద్దతు లభిస్తోందని కుల్దీప్ యాదవ్ పేర్కొన్నాడు.

### టికెట్‌లేని ప్రయాణం..

## రూ.100కోట్ల ఆదాయం



ముంబయి: రైళ్లలో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి విధించిన జరిమానాతో రైల్వే శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. ఏడు నెలల వ్యవధిలో రూ.100.67కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ(సీఆర్) తెలిపింది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు కమర్షియల్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ద్వారా టికెట్ లేకుండా అక్రమంగా ప్రయాణిస్తున్న ప్రయాణికులను అధికారులు పట్టుకున్నారు. వారిపై 19.82లక్షల కేసులను నమోదు చేశారు. గతేడాది ఇదే సమయంలో టికెట్ లేని ప్రయాణికులపై 16.37లక్షల కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది మాత్రం ఆ సంఖ్య 21.08శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు.

గతేడాది జరిమానా కింద సీఆర్‌కు రూ.80.02కోట్లు ఆదాయం రాగా.. ఈ ఏడాది 25.81 శాతం పెరుగుదలతో రూ.100.67కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు, టికెట్ లేకుండా ప్రయాణించే వారిపై రైల్వేశాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రమాదకరం

### మంత్రి యనమల రామకృష్ణుడు



అమరావతి: ప్రపంచ ఆర్థిక నేరగాళ్ల జాబితాలో చోటు సాధించిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరువు తీశారని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు.విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నది ప్రజల సంకల్పమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

జగన్‌లాంటి వారు రాజకీయాల్లో ఉండటం ప్రమాదకరం. ఆయనది ప్రజా సంకల్ప యాత్ర కాదు. కేసుల నుంచి తప్పించుకునేందుకు చేపట్టిన యాత్ర. వై%ఎస్ కుటుంబం రాష్ట్రాన్ని అడ్డదారుల్లో దోచుకుంది. అప్పుడు దోచుకున్న ఆస్తులను రక్షించుకునేందుకు, కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ రాజకీయాల్లో కొనసాగుతున్నాడు. ఆర్థిక అక్రమాల ఆరోపణల కింద ఇన్ని కేసులు ఎదుర్కొంటున్న రాజకీయ నాయకుడు ప్రపంచంలో మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు. జగన్‌పై కొత్తగా వస్తున్న ఆరోపణలపై సీబీఐ, సీబీడీటీ విచారణ చేయాలి. వీలైనంత త్వరగా నిజాలను నిగ్గు తేల్చాలి అని యనమల డిమాండ్ చేశారు.




## శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం

# రాజగోపుర నిర్మాణ శంకుస్థాపన



విశాఖపట్నం : శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం అయిన శ్రీ సీతీరామచంద్ర స్వామి వారి ఆలయం అంబికాబాగ్ నందు శ్రీ సంపత్ వినయఘర్ దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త టి.ఎస్. రాజేశ్వరన్ వారి ప్రోత్సాహంతో రూ. 12000000/-ల వ్యయంతో నిర్మాణం చేయబోవు రాజగోపుర నిర్మాణం కొరకు ఆదివారం ఉదయం పైడికొండల మాణిక్యలరావు గౌరవనీయులైన మంత్రివర్యలు, దేవదాయ ధర్మదాయ శాఖ వారిచే రాజగోపుర నిర్మాణ శంకుస్థాపన చేయడమైనది అనంతరం మంత్రివర్యులు పైడికొండల మాణిక్యలరావు మాట్లాడుతూ సిజిఎఫ్ ఫండ్స్ నుండి 16000000లు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి రూ. 18000000లు, విరాళాలు, హుండీ ద్వారా సుమారు రూ. 3800000లు మరియు రాజగోపుర నిర్మాణంకు సంపత్ వినయఘర్ దేవాలయ నిధులు రూ. 12000000/-లతో నిర్మాణం చేయబడుచున్నదని తెలిపారు. అందరూ ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమంలో బాగస్వాములై శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నారు.



ఈ కార్యక్రమంలో కంబంపాటి హరిబాబు, పార్లమెంట్ సభ్యులు, పి వి ఎస్ మాధవ్ ఎంఎల్‌సి, వాసుపల్లి గణేశ్‌కుమార్ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు, కె. రామచంద్రమోహన్ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి సింహాచలం, ఎన్‌విఎస్‌ఎస్ మూర్తి, ఉపకమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విశాఖ. ఆలయ ఉపకలెక్టర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి ఎస్‌జె మాధవి, టిఎస్ రాజేశ్వ రన్ దంపతులు, ధర్మకర్తలమండలి సభ్యులు సిహెచ్ చంద్రరావు, ఆర్ చలపతిరావు, సిహెచ్ దుర్గా ప్రసాద్ వి. విజయ్‌కుమార్, ఒ శివయ్య అర్చకలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com